## వార్తాప్రభ - పంచాంగం

**3-9-2025 బుధవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు,
జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం
తిథి : ఏకాదశి 04.21, సెప్టెంబర్ 04 వరకు
నక్షత్రం : పూర్వాషాఢ 23.08 వరకు
వర్జ్యం : 18.05 నుండి 19.46 వరకు
దుర్ముహూర్తం : 11.50 నుండి 12.40 వరకు
రాహుకాలం : 07.36 నుండి 09.09 వరకు
మంచి సమయం : ఉ.6.40 నుండి 7.40 వరకు
సూర్యోదయం : లేదు
సూర్యాస్తమయం : లేదు


వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్
రోజుకు రూ.300/- మాత్రమే
మరిన్ని వివరాలకు : 9347993188
మినిమం 1X6 నెలకు : రూ.3000/-
2/6 సైజ్ నెలకు రూ.6000/-
● అమ్మకం ● అద్దెకు ● కంప్యూటర్ ● ఫర్నీచర్స్ ● స్థలం ● ఆటోమొబైల్స్ ● కావలెను ● సర్వీసు

Y. Sreedevi Proprietor
9397317951 Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) | INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRORS
cere Kajaria, MYK LATICRETE ADHESIVES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements
ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS CP PLUS Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05

ప్రొ॥జి.రాంబాబు సెల్ 9912286666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇళ్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచిన, కొనదలచినవారు
మీ జీవిత భద్రత కోసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి
LIC


## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

## డిప్యూటీ సీఎం చిత్రపటం బహుకరణ



**తిరువూరు, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** తిరువూరు సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో లేకపోవడంతో తిరువూరు జనసైనికుడు తోటరామకృష్ణ ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లగా ఈరోజు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తిరువూరు సబ్ రిజిస్టర్ పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని అందజేసిన ఎమ్మెల్యే కొలికపూడి


Digital India
సురేష్ కమ్యూనికేషన్స్
CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా
ఆర్.టి.ఎ సర్వీసెస్
జి.యస్.యం, ఐ.ఎస్సీ
ఎ.ఎన్.యం రిజిస్ట్రేషన్, & రెన్యూవల్
రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్
ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
లైఫ్ సర్టిఫికెట్లు
Bank of Baroda BC point
TIN PAN Centre
STEEL CITY SECURITIES LTD
Branch Code : 27457
డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03


## జననేత వైయస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నేతలు



**విస్సన్నపేట, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో వైసీపీ పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా అందించిన ఆరోగ్య శ్రీ,ఫీజు రియంబర్స్మెంట్, ముస్లిం రిజర్వేషన్ తదితర సేవల గురించి వారు తెలియజేశారు . మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, వైస్ ప్రెసిడెంట్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె పా%శీ% లక్ష్మయ్య, ఎంపీటీసీ గద్దల మల్లయ్య, మాజీ ఎంపీపీ భూక్యరాణి వైసీపీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న చంద్రగ్రహణం సందర్భంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం మూసివేత



**మోపిదేవి/అవనిగడ్డ, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాన్ని సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం, మధ్యాహ్నం 12:30 గంటలకు చంద్రగ్రహణం సందర్భంగా మూసి వేయబడునని ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. చంద్రగ్రహణం ముగిసిన మరుసటి రోజు ఉదయం ఆలయంలో పుణ్యాహవాచనం నిర్వహించి, ఉదయం 10:00 గంటల నుంచి భక్తులకు స్వామివారి సర్వదర్శన భాగ్యం కల్పించబడునని ఆయన పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి, తగిన విధంగా ఆలయ దర్శన ఏర్పాట్లు వినియోగించుకోవాలని ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు కోరారు.

## డాక్టర్ నేలపాటి సామ్యేలు వారి సతీమణి సుమతి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా కృతజ్ఞత కూడిక

-ఘనంగా సన్మానం చేసిన ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ దైవ సేవకులు





**గుడివాడ, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** జువ్వనపూడి సుమతి టీచర్ గా 35 సంవత్సరాలు విధ్యార్ధిని విద్యార్థులకు చదువు నేర్పించి తన పదవికాలము పూర్తి అయిన సందర్భంగా రెవ.డాక్టర్ నేలపాటి సామ్యేలు తన సతీమణి సుమతీ పదవి విరమణ సందర్భంగా బేతవోలు కారుణ్య సదన్ లో కృతజ్ఞత కూడిక ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ దైవ సేవకులు బిషప్.డా.జి.శ్యాంబాబు,గౌరవ అధ్యక్షులు పాస్టర్స్ జి.యేహేజ్కేలు, డివిజన్ పాస్టర్స్ బి. సునీల్ కుమార్,నాగభూషణం, త్యాగరాజు, భక్తరాజు,సత్యం విజయ్ కుమార్,డేవిడ్ లివింగ్ స్టన్ చంటిరాజు,అనిల్ కుమార్ పాల్గొని వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంత దైవ సేవకులు,శ్రేయోభిలాషులు,టీచర్స బంధువులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన అనంతరం దైవ సేవకులు ప్రత్యేక పార్ధనలు చేసారు.

## నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడికి 5 లక్షల రూపాయలు విరాళంగా అందించిన వల్లభనేని అనిల్



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రాంగణం నందు నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ హరి హర సుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణానికి శ్రీ వల్లభనేని అనిల్ 5,00,000/రూపాయలు (ఐదు లక్షల రూపాయలు) విరాళంగా అందించారు. వారిని వారి కుటుంబాలను శ్రీ అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని ఆలయ కమిటీ తరపున కోరుకుంటూ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## వ్యాసరచన పోటీలలో విద్యాలయ విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** వ్యాస రచన పోటీలలో విద్యాలయ విద్యార్థుల ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలిపారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యాలయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో డైరెక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ ఇటీవల హైదరబాద్‌కు చెందిన టటా బిల్డింగ్ ఇండియా నిర్వహిచింన వివిధ వ్యాస రచన పోటిలలో తమ పాఠశాలకు చెందిన సీనియర్ విభాగంలో 9వ తరగతి విద్యార్థులైన దాసరి మెర్సీప్రియ ప్రధాన స్థానాన్ని, ఈడే సాయిపునీత్ ద్వితీయ స్థానాన్ని, బొడ్డు ఆశాకీర్తన తృతీయ స్థానాన్ని కైవశం చేసుకున్నట్లు తెలిపారు. జూనియర్ విభాగంలో 6వ తరగతి విద్యార్థులైన షేక్ జహదాకుసుమ్ ప్రథమ స్థానంలో, యనమల సాయి శ్రీశాన్వీ ద్వితీయ స్థానంలో బహుమతులు పొందినట్లు, సబ్ జూనియర్ విభాగంలో 5వ తరగతి విద్యార్థులైన సువర్ణ లయక్‌షాన్ ప్రథమ స్థానం, మేడి వంశీసోమేష్ ద్వితీయ స్థానం, బోయన యశ్వంత్‌కి తృతీయ బహుమతి లభించిందన్నారు. ఈ సందర్భంగా టటా బిల్డింగ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ చొప్పర దాస్‌బాబు సమక్షంలో మెడల్స్‌ని, సర్టిఫికెట్స్ అందజేసి విద్యార్థులని అభినందించారు.

## పవన్ పుట్టినరోజు సందర్భంగా కార్తికేయ హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపు



**పిఠాపురం, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** పిఠాపురం మండలం బి.ప్రత్తిపాడు గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పిఠాపురం కార్తికేయ హాస్పిటల్ వారుచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం సుమారు 500 మంది ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రెడ్డి శ్రీనివాస్ విచ్చేసి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియాజేశారు. ఈ వైద్య శిబిరానికి డా మొగలి కాశీ విశ్వనాథం,డా కొమ్మూరు గోవిందు బాబు,డా కర్రిదివ్య,డా ఆదినారాయణ,సూర్య గ్లోబల్ హాస్పిటల్ ఉచితంగా వైద్యుల పంపించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్ ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి డాక్టర్ రాసిన మందులు చీటీ ప్రకారంగా ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు, గ్రామ సర్పంచ్ ఊట రామకృష్ణ అధ్యక్షతన ఈ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని ఈ మెడికల్ క్యాంపుకు అత్యధికంగా ప్రజలు విచ్చేసి జయప్రదం చేశారు అని అన్నారు. ఇప్పుడు వైద్య సేవలు చేయించుకున్న ప్రజలందరూ వైద్యం కోసం కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్, పిఠాపురం కార్తికేయ హాస్పిటల్ రావచ్చని వాళ్లకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం




**హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాపులపాడు మండలం పెరికిడు గ్రామపంచాయతీలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ పెరికిడు గ్రామ సర్పంచ్ జాన్ ప్రకాష్, సచివాలయం కార్యదర్శి రామకృష్ణ చేతుల మీదగా 54 మొక్కలు నటించారు. ఈ కార్యక్రమంలో గొట్టాపు ప్రవీణ్ కుమార్, ముచ్చర్ల గిరిబాబు, షేక్ రహీం, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రుల్లో భాగంగా వీరమాచినేని బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





**హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** వీరమాచినేని బుజ్జి కమిటీ ఆధ్వర్యం లో వేలేరు రోడ్ లోని సి ఐ ఆఫీసు దగ్గర వినాయకుని నవరాత్రులలో భాగంగా 6 వ రోజు పోలిమెట్ల కామాక్షి దేవి ఆధ్వర్యంలో మూడు గంటల సేపు కోలాట కార్యక్రమం నిర్వహించారు. 7 వ రోజు పూజారి సురేష్ ఆధ్వర్యంలో వీరమాచినేని బుజ్జి మనవళ్లు, మనవరాలు మరియు యార్లగడ్డ సతీష్, వీరమాచినేని సత్య ప్రసాద్, అట్లూరి శ్రీనివాసరావు, పోతుమర్తి సత్యనారాయణ, కొల్లి బుజ్జి పాల్గొని పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యార్లగడ్డ సతీష్ చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో 800 పైగా భక్తులు పాల్గొని అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమానికి కావాల్సిన సరుకులు పాలడుగు రామకృష్ణ, కూరగాయలు, స్వీట్స్ కడియాల రమేష్, మంచినీళ్లు ముప్పాళ్ళ కిరణ్ అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో వీరమాచినేని బుజ్జి కొడుకులు, కోడళ్ళు, మేడేపూడి వెంకటేశ్వరరావు (రాజా) కొల్లి రాము, సుజాత,వెలగపూడి నాగమణి, గొట్టిపాటి సత్యాంజలి,గూడవల్లి మధుసూదన్ రావు, ఊహ, పాలడుగు రామకృష్ణ, గూడవల్లి వంశీ, నవ్య, ముప్పాళ్ళ కిరణ్, పోతుమర్తి శివరాం ప్రసాద్(నాని),ఎల్ వి ఎస్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన భక్తులకు వీరమాచనేని బుజ్జి కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే 4వ తారీఖు అనగా గురువారం వినాయకుని ఊరేగింపు, నిమజ్జనానికి విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా భక్తులను కోరారు.

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శివపార్వతుల తనయుడు బొజ్జ గణపయ్య



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 10 లో వెంకట్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కూకట్ పల్లి పార్ట్ వన్ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్,టైల్స్ శ్రీనివాస్, మల్లేష్ యాదవ్,మండప నిర్వహకులు వెంకట ముదిరాజ్, అనిల్,రఘు,కార్తీక్,కిషోర్,రవితేజ, విజయ్,అరవింద్,మహేష్,కాజా, సమీర్,కాలనీవాసులు,శ్రీకాంత్ యాదవ్,జోగారావు,కామయ్య, బంగారయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సకల విఘ్నాలు తొలగి గణేశ్వరుడు అందరినీ ఆశీర్వదించాలి

*రూ. 7.5 లక్షలకు లడ్డు ప్రసాదమును సొంతం చేసుకున్న కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ యాదవ్*





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మసీద్ బండ గ్రామంలో శ్రీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డూ ప్రసాదంను 7.5 లక్షలకు వేలం పాట ద్వారా శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ సొంతం చేసుకున్నారు..అయిదు రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డూను వేద మంత్రాల ఆశీర్వాచలతో గ్రామ ప్రజల సమక్షంలో నిర్వాహకులు ఘనంగా లడ్డూను అందజేశారు. వరుసగా మూడు సార్లు వినాయక లడ్డూను కొనుగోలు చేయడం సంతోషంగా ఉందని, సకల విఘ్నాలు తొలగి అందరికీ ఆ వినాయక ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ,సినీ,సంఘ ప్రముఖులు పాల్గొన్నారు.

## 35 శాతం లాభాలు వాటాను వెంటనే చెల్లించాలి

**కార్మికుల పక్షాన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం**

**-మెడికల్ బోర్డులో కార్మికులకు న్యాయం చేయాలి.**

**-నూతన ట్రాన్స్ఫర్ పాలసీని రద్దు చేయాలి**

**-టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి)కొత్తగూడెం టౌన్,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల ఒలంపిస్తున్న వ్యతిరేక విధానా లకు నిరసనగా మంగళవారం నాడు. సింగరేణి కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో సింగరేణి కార్మికులకు కోరిన కోరికలు నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్చారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి అతి పెద్ద పరిశ్రమగా పేరుగాంచిందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి ముందు నాటి పాలకులు సంస్థలోని కార్మికులను క్రమ క్రమంగా తగ్గించారాని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి వద్ద బకాయిగా తీసుకున్న 43 వేల కోట్లను వెంటనే సంస్థకు చెల్లించాలని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి సంస్థ నందు పనిచేస్తున్న కార్మికులకు కారుణ్య నియామకాలు అనే పేరుతో సంస్థ నందు పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఉద్యోగాల కల్పనకు ఎంతగానో కృషిచేసిందన్నారు. నాడు కోల్పోయిన ఉద్యోగాలను కెసిఆర్ నాయకత్వంలో తిరిగి సంపాదించుకున్నామని గుర్తు చేశారు. సంస్థ నందు నూతనంగా నిర్వహించే బొగ్గు బ్లాకులను వేలంపాటకు సంబంధం లేకుండా సింగరేణి సంస్థకే అప్పగించాలని చెప్పారు. సంస్థకు వచ్చిన లాభాలలో 35 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని అన్నారు. ప్రతి నెల కార్మికులకు మెడికల్ బోర్డులను నిర్వహించి హాజరైన సంఖ్యలో 90 శాతం కార్మికులను అన్ఫిట్ గా నిర్ధారించి వారి పిల్లలకు ఉద్యోగ కల్పనకు సంస్థ కృషి చేయాలని చెప్పారు. సంస్థ నందు కొత్తగా ప్రవేశపెట్టిన ట్రాన్స్ఫర్ పాలసీలను రద్దు చేయాలని అన్నారు. ఈ ట్రాన్స్ఫర్ పాలసీరావల్ల కార్మికుల ఎంతగానో నష్టపోతున్నారని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణి సంస్థను కాపాడుకునే బాధ్యత కార్మికులపై ఎంతగానో ఉందని చెప్పారు. నాడు కార్మిక వాడలు కలకలాడుతూ ఉండేవన్నారు. సింగరేణి సంస్థ కార్మికులకు వారి కుటుంబాలకు విద్య వైద్యం విషయాలలో మెరుగైన సదుపాయాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, టీబీజీ కె స్ వైస్ ప్రెసిడెంట్ కాపు కృష్ణ, దిండిగాల రాజేందర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమ రాఘువేందర్రావు, ఫిట్ సెక్రటరీలు, అన్ని ఏరియాలో కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కవద్దు!!

- అపరిచిత వీడియో కాల్స్ అనుమతించవద్దు
- డిజిటల్ అరెస్ట్ మోసపూరిత నాటకం
- రామగుండం సైబర్ క్రైమ్ సీఐ కృష్ణమూర్తి





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 2 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సుకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులకు వివరణాత్మక సందేశం ఇచ్చారు రామగుండం సైబర్ క్రైమ్ సిఐ కృష్ణమూర్తి. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల మెగా స్పెషల్ క్యాంపు రెండవ రోజు సందర్భంగా సైబర్ క్రైమ్, షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సీఐ పలు సూచనలను చేశారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం బాధ్యులు స్నేహలత, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాంబశివరావు, ఎన్ఎస్-ఎస్ టీం డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బ్యాడ్మింటన్ కేవలం ఆట కాదు, జీవిత పాఠం

- సవాళ్లను ఎదుర్కొనేలా స్ఫూర్తిని నింపే ఉత్తమ గురువు
- గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ గా తెలంగాణ
- "యోనెక్స్-సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, సెప్టెంబర్ 02:** :(వార్తా ప్రభ ప్రతినిధి)బ్యాడ్మింటన్ కేవలం ఒక ఆట మాత్రమే కాదని, జీవితానికి ఎన్నో పాఠాలను నేర్పే ఉత్తమ గురువు అనిరాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బీఏటీ) అధ్యక్షుడు శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా కన్హా శాంతివనంలోని హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో బీఏటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "యోనెక్స్ - సన్ రైజ్ 79వ సౌత్ జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2025" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కోర్టులో పడిన ప్రతిసారీ లేచి నిలబడే షటిల్ జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి మనకు గొప్ప స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రకాష్ పదుకొనె, పుల్లెల గోపీచంద్, పీవీ సింధు, సైనా నెహ్వాల్, సాత్విక్, చిరాగ్, శ్రీకాంత్ వంటి దిగ్గజ క్రీడాకారులు బ్యాడ్మింటన్లో మన దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. అలాంటి గొప్ప క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని కేవలం పాయింట్ల కోసం మాత్రమే కాకుండా, దేశం కోసం ఆడాలని యువ క్రీడాకారులకు సూచించారు. మీ క్రమశిక్షణే అసలైన కోచ్ అని, నిరంతర పరిశ్రమే అసలైన స్పాన్సర్ అని, ఆత్మ విశ్వాసం, గెలవాలనే పట్టుదలే మీ అసలైన బలం అని వారికి మార్గ నిర్దేశం చేశారు. తెలంగాణను గ్లోబల్ స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. అత్యుత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల ప్రపంచ స్థాయి సౌకర్యాలను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, టీయూఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, బీఏటీ ప్రధాన కార్యదర్శి, బ్యాడ్మింటన్ నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కటాక్షం ఉండాలి.

**పలు మండపాలలో గణనాథునికి బిజెపి నేతల, శ్రేణుల ప్రత్యేక పూజలు**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 2 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మాదినగూడ శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ సహకారంతో పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు%ఎ%శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్,స్థానిక బిజెపి నాయకులు,మిత్రులు శ్రేయోభిలాషులు తో కలిసి బోయిని అనూష మహేష్ యాదవ్ పాల్గొని ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాని ప్రారంభించారు. తదనంతరం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కటాక్షం సదా ఉండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,చేపట్టే పనుల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయాలు సాధించాలని ఆస్వామి వారిని ప్రార్థించారు. ఈ యొక్క పూజ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సురేష్ కురుమ,కుమార్ ,శంకర్,ఆంజనేయులు, దినేష్,శ్రీనివాస్ యాదవ్,కాలనీ వాసులు,భక్తులు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో సంక్షేమ సంఘం

# ఎన్నికల నగారా మోగింది

*ఎన్నికల సందర్భంగా స్థానిక కార్పొరేటర్, సిఐని కలిసిన ఎన్నికల స్టీరింగ్ కమిటీ సభ్యులు*



స్థానిక కార్పొరేటర్ ని కలిసిన స్టీరింగ్ కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట 126 డివిజన్ రాజీవ్ గృహకల్ప కాలనీలో సంక్షేమ సంఘం ఎన్నికల సన్నాహాలు ప్రారంభమయ్యాయి. గతంలో 2018లో జరిగిన ఎన్నికల్లో ఏర్పడిన పాలక మండలి రెండు సంవత్సరాలపాటు మాత్రమే బాధ్యతలు నిర్వహించింది. అనంతరం 2020లో కరోనా మహమ్మారి కారణంగా ఎన్నికలు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నికలు జరగకపోవడంతో ఈసారి కొత్తగా ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. కావున ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కాలనీవాసులు స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం ఎన్నికల స్టీరింగ్ కమిటీ మంగళవారం 126వ డివిజన్ కార్పొరేటర్‌ను కలిసింది. ఎన్నికల విధివిధానాలు, నిబంధనలు, షరతులు గురించి వివరాలు తెలియజేశారు. కాలనీలో ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు స్థానిక పోలీసుల సహకారంతో ఎన్నికలను నిర్వహించనున్నారు అని కమిటీ సభ్యులు తెలిపారు.



ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు సిఐను కలిసి వినతి పత్రం సమర్పించిన స్టీరింగ్ కమిటీ సభ్యులు

**ఎన్నికల ముఖ్య నిబంధనలు:** రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటూ, ఆస్తి పత్రాలు కలిగిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. ఒక ఇల్లు ఒకటే ఓటు హక్కు పొందుతుంది. జనరల్ సెక్రటరీ నామినేషన్ ఫీజు రూ.20,000, ప్రెసిడెంట్ పదవికి నామినేషన్ ఫీజు రూ.28,000. నామినేషన్లు సెప్టెంబర్ 7, 8 తేదీల్లో స్వీకరించబడతాయి. నామినేషన్ల పరిశీలన సెప్టెంబర్ 9న జరుగుతుంది. ఓటింగ్ సెప్టెంబర్ 14న నిర్వహించబడుతుంది. ఓటింగ్ ఉదయం 6:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు కొనసాగుతుంది. ఓట్ల లెక్కింపు అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతుంది. కాలనీలో పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా కార్పొరేటర్, సీఐ ను కలిసిన వారిలో స్టీరింగ్ కమిటీ సభ్యులు చింతకుంట్ల అనిల్, జి. కోటేశ్వరరావు, బి. మహేష్ చారి, కె. ప్రకాష్, వెన్ను చిన్మయి, మొగిలి అనిత రెడ్డి, పట్లోళ్ల మాధవి, ఎండి. మునిరా బేగం, నరసయ్య, రమేష్ మొదలగు వారు ఉన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## నవోదయలో 8వ తరగతి సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థిని అభినందించిన ఎంపీడీవో తాళ్లూరి రవి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 02:** :(వార్తా ప్రభ ప్రతినిధి) జూలూరుపాడు మండలం కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్ లో మొగిలి గీతిక విద్యార్థిని 8వ తరగతికి నవోదయ సీటు సాధించడం జరిగినది. ఈ సందర్భంగా జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి రవి విద్యార్థిని మొగిలి గీతికను శాలువా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్లో నవోదయ సీటు జిల్లా స్థాయిలో సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణం అన్నారు. నవోదయ సీటు కోసం విద్యార్థి పట్ల శ్రద్ధ కలిగి కృషిచేసిన స్కూల్ మేనేజ్మెంట్ కు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినికి నవోదయ సీటు సాధించడానికి ప్రోత్సహించిన విద్యార్థిని తండ్రి మొగిలి కృష్ణను ఆయన అభినందించారు. మునుముందు ఇంకా కాంపిటేటివ్ పరీక్షల్లో సాయి ఎక్సలెంట్ స్కూలు మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సాయి ఎక్సెంట్ పాఠశాల డైరెక్టర్ ఆరెబోయిన హుస్సేన్ మాట్లాడుతూ నవోదయలో మొగిలి గీతిక సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందని, ఈ విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి 6వ తరగతికి నవోదయలో ఆరుగురు విద్యార్థులు మా యొక్క పాఠశాల నుంచి సీట్లు సాధించడం జరిగిందన్నారు. పల్లె పల్లెకు పట్టణ స్థాయి విద్యను అందించడమే మా యొక్క ముఖ్య లక్ష్యం అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్లు జక్కుల శివకుమారి, ఆరెబోయిన నాగలక్ష్మి, ఉపాధ్యాయులు నరసింహారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 1 లో ఘనంగా అన్నదాన కార్యక్రమం.



**కూకట్ పల్లి,సెప్టెంబర్2 (వార్తాప్రభ):** వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 1 లో కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండప నిర్వహకులు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని పూజతో సకల జనులకు విఘ్నలు తొలగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు ఎం.విఠల్,బాలు యాదవ్,టైల్ శ్రీనివాస్, మండప నిర్వాహకులు పరమేష్ గౌడ్, రామ్ రెడ్డి,సతీష్,కాసిం యాదవ్, శివకుమార్,శివ, కాలనీవాసులు మల్లేష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్, మల్లికార్జున్,అశోక్ యాదవ్,కామయ్య,కాలనీవాసులు యువకులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**జవహర్ నగర్, సెప్టెంబర్ 02:(వార్తా ప్రభ)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓబీసీ సెల్ చైర్మన్ పసుపులేటి వీరభాస్కరరావు ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసినటువంటి కార్యక్రమాలను అన్నింటిని గుర్తు చేసుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పీసీసీ నాయకులు, ఓయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వై.యస్.ఆర్ ముఖ్యమంత్రిగా ఈ సమాజానికి చేసిన సేవలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ మొగిలిపాక వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ జనరల్ సెక్రెటరీ రేగోటి సురేష్ పద్మశాలి,బండి కృష్ణ గౌడ్, ఏ.నరసింహ ముదిరాజ్, వెంకటేష్, శ్రీనివాసులు, సత్యనారాయణ, రమేష్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## పవన్ చేసిన పని జగన్ కూడా చేస్తే ?

: రాజకీయాల్లో నిరంతరం మార్పు అవసరం. ఎవరు ఏమిటి అన్నది కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ముఖ్యం. అన్నింటికీ మించి ఇది ప్రజలతో ముడుపడున్న రంగం. ప్రజలతో నడిచే వారికే ఆదరణ ఉంటుంది. ఆ దిశగా పార్టీని నాయకులను ప్రజలకు చేరువ చేయడానికి అనుక్షణ కృషి చేయాల్సి ఉంటుంది. ఇక అధికారంలో ఉండే పార్టీలకు కొన్ని అడ్వాంటేజెస్, మరి కొన్ని డిస్ అడ్వాంటేజెస్ ఉంటాయి. విపక్షంలో ఉన్న పార్టీకి అయితే ఎక్కువ స్వేచ్ఛ ఉంటుంది అందువల్ల సరిగ్గా ఉపయోగించుకుంటే ఇదే సరైన సమయం అని అంతా అంటున్నారు. సేనతో సేనాని అని ఈ మధ్యనే మూడు రోజుల పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ పరంగా కార్యక్రమాలు నిర్వహించి వారికి బూస్ట్ ఇచ్చారు. పార్టీ గురించి వారికి చెప్పారు. అలాగే క్యాడర్ గురించి తెలుసుకున్నారు. గ్రౌండ్ లెవెల్ లో ఏమి జరుగుతోంది అన్నది ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. దాని వల్ల జనసేనలో కొత్త ఉత్సాహం వచ్చింది. అదే విధంగా వైసీపీ కూడా చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు. కార్యకర్తలతో జగన్ మీటింగులు ఎపుడు అన్న చర్చ అయితే సాగుతూ వస్తోంది. పార్టీకి జీవనాడి క్యాడర్, నాయకులు అన్న వారు పదవులు ఉంటే ఒకలా లేకపోతే మరోలా ఉంటారు. కానీ ఆరు గాలం పనిచేసేది క్యాడర్. పైగా వారు ఒక్కసారి జెండా పట్టుకుంటే చచ్చేదాకా వదలరు. అంతటి అభిమానం వారి సొంతం. అందువల్ల క్యాడర్ ని గట్టిగా ఉంచుకోవాలి. వారి మన్ననలను పొందాలి. వారిని ఆదరించాలి. టీడీపీ ఎపుడూ చేసే కార్యక్రమం అదే. మరి జనసేన కూడా అదే దారిలో వెళ్తోంది. వైసీపీ కూడా అదే తీరున ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఉన్న కార్యకర్తలతో అధినేత నేరుగా భేటీలు వేస్తే గ్రౌండ్ లెవెల్ వాస్తవాలు తెలుస్తాయని అంటున్నారు. జగన్ కి ఓటమి తరువాత కొన్ని తెలిసి వచ్చాయని అంటున్నారు. సర్వేలను నమ్ముకుని చేసిన 2024 ఎన్నికలు పుట్టిని నిండుగా ముంచాయన్నది అర్థం అయింది అని అంటున్నారు. అందువల్ల సర్వేల జోలికి అయితే ఈసారి పోదలచుకోలేదని చెబుతున్నారు ఇది మంచి విషయంగానే పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో కోటరీ నుంచి కూడా జగన్ దూరం అయితే క్యాడర్ తో బంధం గట్టిగా పెనవేసుకుంటే వైసీపీకి మంచి రోజులు వచ్చినట్లే అంటున్నారు. ఈ రోజుకీ కోటరీ జగన్ చుట్టూ ఉందని అంటున్నారు. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన మాజీ ఎంపీ వి విజయసాయిరెడ్డి వంటి వారు కూడా విమర్శలు దాని మీదనే చేశారు. జగన్ పార్టీ క్యాడర్ ఏమనుకుంటుంది అన్నది తానే స్వయంగా తెలుసుకుని దానికి తగినట్లుగా పార్టీని తీర్చిదిద్దాలని కోరుతున్నారు. మరో వైపు చూస్తే పదవులకు పెద్ద పీట వేయాలని అంతా కోరుతున్నారు. చాలా చోట్ల గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికే ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అయితే వారిలో ఎక్కువ మంది జనంలో రావడం లేదు. ఇక క్యాడర్ కి అందుబాటులో ఉండని వారు ఉన్నారు. ప్రజాదరణ విషయంలోనూ అంతగా గ్రాఫ్ లేని వారు కూడా ఉన్నారని అంటున్నారు. ఇక ప్రజా సమస్యల మీద పార్టీ కోసం పనిచేసే వారిని ఎంపిక చేయకపోతే క్యాడర్ కి నేతలకు మధ్య గ్యాప్ అలాగే కంటిన్యూ అవుతుందని అది చివరికి పార్టీకి ఇబ్బంది తెస్తుందని అంటున్నారు. అందువల్ల ఎవరిని ఇంచార్జిగా చేయాలన్నా దాని మీద క్యాడర్ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటే అంతా కలసి పనిచేస్తారు అని అపుడు పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అంటున్నారు. మరి ఈ సూచనలు అన్నీ వైసీపీ అధినాయకత్వం ఆలకించి వచ్చే ఎన్నికల నాటికి పార్టీకి ఈ రోజు నుంచే సంసిద్ధం చేయాలని కోరుతున్నారు. ఆ దిశగా ఇప్పటి నుంచే బలమైన అడుగులు పడాలని అంతా కోరుతున్నారు.

## ఈ నెల 7న ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపికలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7వ తేదీన జిల్లా సీనియర్ పురుషుల, మహిళల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ ప్రధాన కార్యదర్శి కె.దిలీప్ ప్రసన్న బాబు తెలిపారు. పటమట చెన్నుపాటి రామకోటయ్య నగర పాలక సంస్థ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో 7వ తేదీ ఉదయం 7గంటలకు ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, జన్మదిన ధృవీకరణ పత్రంతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన జట్లు సెప్టెంబర్ 27, 28 తేదీల్లో విజయవాడలో జరుగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటాయని తెలిపారు.

## ఆశ-ఆశయం



నీతిగా బ్రతుకుతాం
జ్యోతిలా వెలుగుతాం
జాతి మేలు కోరుతాం
ఖ్యాతిని నిలబెడుతాం
యేరులా సాగుతాం
పైరులా పెరుగుతాం
అందరికి సాయపడే
నీరులా మారుతాం
వానలా కురుస్తాం
తేనెధార అవుతాం
వీనులవిందు చేస్తూ
వీణలా మ్రోగుతాం
మొక్కలా ఎదుగుతాం
పక్కిలా ఎగురుతాం
మంచి పనులే చేసి
చుక్కలా వెలుగుతాం

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

# ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ ఏంతో అవసరం

● కె బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణ వేణి





**విజయవాడ పశ్చిమ సెప్టెంబరు 2:-(వార్తా ప్రభ ప్రతినిధి)**వృత్తి, ఉద్యోగం, కుటుంబం మొదలైన బాధ్యతల ఒత్తిడిలో వ్యక్తిగత ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం తగదని, ప్రతి అధ్యాపకుడూ తన ఆరోగ్యాన్ని కాపాడుకోవటం కోసం తగినంత పోషకాహారం తీసుకుని, ఆరోగ్య సూత్రాలు పాటించాలని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. లక్ష్మీ ఫౌండేషన్ హాస్పటల్స్ సౌజన్యంతో మంగళవారం కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యాన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కృష్ణవేణి మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉండాలని సూచించారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం కళాశాల తీసుకుంటున్న చర్యలను వివరించారు. డాక్టర్ అశోక్, డాక్టర్ గురవయ్య వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేసారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సాంబశివరావు, డి.పవన్, శాంతిబాబు, గౌతమీదేవి పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో మీకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నాకు చెప్పండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలుపవలెనని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం. అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మొగల్రాజపురం, జమ్మి చెట్టు సెంటర్, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్, నిర్మల కాన్వెంట్ రోడ్, ఆటోనగర్ రోడ్ ప్రాంతాలని పర్యటించి పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటి వద్దని వ్యర్థల సేకరణ చేస్తున్నారా, ప్రజలు వ్యర్థాలను ఇంటి వద్దనే విభజిస్తున్నారా, వారికి తడి చెత్త, పొడి చెత్త, హానికారక వ్యర్థాలను వేరుచేసి ఇమ్మని అవగాహన కల్పిస్తున్నారా, వీధిలో పడేస్తున్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారా, ప్రతిరోజు సైడ్ కాలువలను, రహదారులను, శుభ్రపరుస్తున్నారా వంటి అంశాలను అడిగారు. ప్రతిరోజు తాము వ్యర్థాలను సేకరిస్తున్నామని, పేరుకుపోయిన వ్యర్థాలను వాహనాలు అందుబాటులో ఉంటేనే తీయగలుగుతున్నామని అన్నారు. వాహనాలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేటట్టు చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, కమిషనర్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణకి వారికి సరిపడ పనిముట్లు ఉన్నాయా, తోపుడుబండ్లు సరైన సంఖ్యలో ఉన్నాయా, చెత్త బుట్టలు సరిపోతున్నాయా, మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం ఇంకా ఏమైనా అవసరమైనచో తమకు నేరుగా తెలుపవచ్చని పారిశుధ్య కార్మికులతో అన్నారు. పారిశుధ్య కార్మికులు వారికి పనిముట్లలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉన్న ఎప్పటికప్పుడు అవి మరమ్మతులు చేయించి అధికారులు అందజేస్తున్నారని అన్నారు. తదుపరి అక్కడున్న మాన్సూన్ రెస్పాన్స్ టీమ్ తో మాట్లాడి వారిని అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు వర్షపు నీటి నిల్వలను రోడ్డు నుంచి తొలగించాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

# పశ్చిమలో వాడ వాడలా దివంగత మాజీ ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు

● కార్యక్రమాల్లో సుడిగాలి పర్యటన లా పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి ● వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి ,వైసీపీ సీనియర్ నాయకులు ● విద్యార్థులకు బ్యాగులు, పేదలకు పండ్లు, అన్నదానం చేసిన మాజీ మంత్రి వెలంపల్లి





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దివంగత మాజీ ముఖ్యమంత్రి మహానేత డా వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో డా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు సుడిగాలి పర్యటనలా ప్రతి డివిజనులో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాలకి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, పేదలకు పండ్లు, అన్నదానం చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి ఇన్ని సంవత్సరాలు గడిచిన పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం చేశారన్నారు. విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంద్రబాబు హయంలో పేదలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన సువర్ణ యుగంలా సాగిందన్నారు. వైయస్ ఆర్ పెట్టిన మంచి పథకాలు కూడా చంద్రబాబు తీసివేశారన్నారు.స్థానిక 55వ డివిజన్, యర్రకట్ట వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారుస్థానిక 48వ డివిజన్, చిట్టినగర్ గౌతమ్ పబ్లిక్ స్కూల్ వద్ద స్థానిక డివిజన్ అధ్యక్షులు పిళ్ల సూరిబాబు జగ్గు, అయితా కిషోర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేసారుస్థానిక 46వ డివిజన్, మేయర్ కార్యాలయం వద్ద నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నరేంద్ర ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.స్థానిక 42వ డివిజన్, శివాలయం సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ పడిగిపాటి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. అలాగే స్థానిక 40వ డివిజన్, భవానీపురం, బ్యాంక్ సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాలలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తల, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ క్రీడాకారిణి దోకుపర్తి తేజస్విని ను అభినందించిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో (డబుల్స్ )ఉమెన్ కేటగిరీలో ప్రథమ బహుమతి సాధించిన దోకుపర్తి తేజస్విని(15) ను ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అభినందించారు.భవానిపురం కు చెందిన దోకుపర్తి తేజస్విని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది.. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఇటీవల తిరుపతిలో నిర్వహించిన బ్యాడ్మింటన్ డబుల్స్ ఉమెన్ కేటగిరిలో తేజస్విని ప్రథమ బహుమతి సాధించింది. మెరుగైన ప్రతిభను కనబరిచిన దోకుపర్తి తేజస్విని కు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ అభినందించి ట్రోఫీను అందజేశారు.శాప్ కోచ్ కే భాస్కర్ శిక్షణ లో ప్రతిభ కనబరిచినచిన్నారి తేజస్విని అడ్డూరి శ్రీరామ్, ప్రత్తిపాటి శ్రీధర్ అభినందించారు. భవిష్యత్తులో భారతదేశం తరపున బ్యాడ్మింటన్ విభాగంలో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు కూటమి నేతలు కోలపల్లి గణేష్, పచ్చిపులుసు శివప్రసాద్, వేరుకొండ ఉమాకాంత్, మంగళపురి మహేష్, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు శిరీషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ ఎక్స్పర్ట్స్ వారి గణేష్ చతుర్థి వేడుకలు.





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్యనారాయణపురం బీ ఆర్. టీ. ఎస్ రోడ్డులోని ప్రాపర్టీ ఎక్స్పర్ట్స్ కార్యాలయంలో కొలువు తీరిన గణనాధుడు కి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా బర్ల రఘు శిరీష దంపతులు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ చరిత్రలో మొట్టమొదటిసారిగా రియల్ ఎస్టేట్ సర్వీస్ సెంటర్ ని మొదటి బ్రాంచ్ గా విజయవాడలో ప్రారంభించడం జరిగింది. మా ప్రాపర్టీ ఎక్స్పర్ట్స్ రియల్ ఎస్టేట్ సర్వీస్ సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశం సామాన్య మధ్యతరగతి వారందరికీ కూడా రియల్ ఎస్టేట్ గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరిని రియల్ ఎస్టేట్లో ఇన్వెస్ట్ చేసే విధంగా ప్రోత్సహిస్తూ రియల్ ఎస్టేట్ ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. సామాన్య మధ్యతరగతి వారు కూడా రియల్ ఎస్టేట్లో ఇన్వెస్ట్ చేసే విధంగా 100 గజాల ప్రోటీన్ లక్ష రూపాయలకే అందించడం జరిగింది. అదేవిధంగా రానున్న రోజుల్లో రియల్ ఎస్టేట్ ని మరింత చేరువ చేసే విధంగా వంద గజాల ప్లాట్లు 50వేలకి ఇవ్వాలని ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం.రియల్ ఎస్టేట్లో ఇన్వెస్ట్ చేయాలనుకునేవారు తెలిసినవారిని చుట్టాలని సలహాడకుండా ఒక ప్రాపర్టీ ఎక్స్పర్ట్ ని కనుక సలహా అడిగితే 100% జెన్యూన్ ప్రాపర్టీని కొనడానికి అవకాశం ఉంది అదేవిధంగా రియల్ ఎస్టేట్లో జరిగే మోసాల నుంచి దూరంగా ఉండటానికి అవకాశం ఉంటుంది.మా ప్రాపర్టీ ఎక్స్పెస్ ఈ సలహాలను పూర్తి ఉచితంగా అందించడం జరుగుతుంది. రియల్ ఎస్టేట్లో ఇన్వెస్ట్ చేయాలనుకున్నారు ప్రతి ఒక్కరు కూడా మా ప్రాపర్టీ ఎక్స్పర్ట్ సర్వీసింగ్ పొంది రానున్న రోజుల్లో లక్షాధికారులు కోటేశ్వర్లుగా మారాలని కోరుకుంటున్నాము. కస్టమర్లు, శ్రేయోభిలాషుల సహకారంతో భవిష్యత్తులో గణేష్ చతుర్థి వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తామన్నారు.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు..ప్రాపర్టీ ఎక్స్పర్ట్స్ మీ కష్టార్జితాన్ని వృధా కానివ్వమని హామీ ఇచ్చారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జనసేన ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఏపీ ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు,జనసేన నాయకులు పెనుగొండ సుబ్బారాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. స్తానిక మహిళలకు చీరలు, దుప్పట్లు పంచి పెట్టారు.ఈ సందర్భంగా బాడిత శంకర్ మీడియా తో మాట్లాడుతూ రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని ప్రజల సమస్యలే తన సమస్యలుగా ప్రజాసేవే పరమావధిగా భావించి రాజకీయాల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వాన్ని దీటుగా ఎదుర్కొని జనసేన పార్టీని బలోపేతం చేయడంలో పవన్ చూపిన పట్టుదల అభినందనీయమైనదన్నారు. పవన్ కళ్యాణ్ తోనే చివరి వరకు రాజకీయ ప్రయాణం కొనసాగిస్తానని ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జనసేన పార్టీ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్ తెలిపారు.. ఏపీ ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు, జనసేన నాయకులు, పెనుగొండ సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రజల మనిషిగా , సమాజ శ్రేయోభిలాషిగా జనహితాన్ని కోరుకునే పవన్ నిండు నూరేళ్ల ఆరోగ్య, ఆనందాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, మంతపురం రాజేష్, కూరాకుల సురేష్, సమ్మెట రాజా నాయుడు, దుర్బేసుల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..

# మధు మస్తాన్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ చిరంజీవి యువత అధ్యక్షులు షేక్ మధు మస్తాన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 54 వ జన్మదిన వేడుకలు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, అఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ ప్రసాద్, ఎల్ శ్యామ్ ప్రసాద్,ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి రామారావు,జన సైనికులతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు.కూటమి నేతలు హాజరై సంబరాలు జరిపారు.పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని నిరంతరం ప్రజాసేవలో కొనసాగాలని పలువురు నేతల ఆకాంక్షించారు.. కార్యక్రమంలో బీజేపీ వెస్ట్ ఇన్చార్జ్ కోలపల్లి గణేష్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ పచ్చి పులుసు శివప్రసాద్, జనసేన వీరమహిళలు మల్లేపు విజయలక్ష్మి, రెడ్డిపల్లి అనిత, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు శిరీషా కిరణ్ , కూటమి నేతలు రెడ్డిపల్లి గంగాధర్, పోతిన భేసు కంటేశ్వరుడు, పల్లంటి ఆది, వేరుకొండ ఉమాకాంత్ ,కొమ్మూరి అరవింద్, యెనిగళ్ళ అమర్ బాబు , పిళ్ళ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు..

# దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ కిచెన్

● సి.కె దిన్నె జిల్లా ప్రజా పరిషత్ స్కూల్లో స్మా ర్ట్ కిచెన్ ను ప్రారంభించిన రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి లోకేష్ ● పనితీరును పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తామని వెల్లడి ● ఈసారి విద్యార్థులతోపాటు తనకు కూడా పరీక్షేనన్న మంత్రి లోకేష్ ● విద్యార్థులను కన్నబిడ్డల్లా భావించి నాణ్యమైన విద్య అందించాలని సూచన

(సి.రాజా రెడ్డి, కడప)

**కమలాపురం:** దేశంలోనే తొలిసారిగా కమలాపురం నియోజకవర్గం సికె దిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణలో రూ.2కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ను మంత్రి లోకేష్ వర్చువల్ గా ప్రారంభించారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ఈ 5 స్మార్ట్ కిచెన్ల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపిస్తారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్ తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్ లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటుచేసిన ఆర్ఓ ప్లాంటు నీటినే వంటకు ఉపయోగిస్తారు. ఆర్ఓ ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను కూడా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం శుచి,రుచితో కూడిన భోజనాన్ని నిర్ణీత సమయానికి తాము అందించగలమని సిబ్బంది తెలిపారు. డిసెంబర్ కల్లా కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచికరమైన ఆహారాన్ని అందిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని స్మార్ట్ కిచెన్లను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్ ను సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడ సరుకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. సికె దిన్నె స్కూలు స్మార్ట్ కిచెన్ పనితీరునుబట్టి దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేస్తామని మంత్రి తెలిపారు.

**విద్యార్థులతో మంత్రి లోకేష్ భేటీ** ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థినుల తరగతి గదిని పరిశీలించిన లోకేష్, వారితో భేటీ అయ్యారు. గత ఏడాది కాలంగా తాము చేపట్టిన సంస్కరణలు ఎలా ఉన్నాయని విద్యార్థులను వాకబు చేసి, వారి నుంచి సలహాలు స్వీకరించారు. విద్యార్థినులు మాట్లాడుతూ... సెమిస్టర్ వైజ్ టెక్స్ట్ బుక్స్ విధానం అమలుచేయడం వల్ల తమకు మోతబరువు తగ్గిందని తెలిపారు. క్లాస్ లీడర్ జాస్మిన్ మాట్లాడుతూ... సన్నబియ్యం ఇస్తుండటం వల్ల మధ్యాహ్న భోజనం గతంకంటే ఇప్పుడు రుచిగా బాగుంటుందని చెప్పింది. తమ స్కూలులో కంప్యూటర్ ల్యాబ్స్, కొత్త




బెంచిలు ఏర్పాటుచేయాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని కోరగా, సాధ్యమైనంత త్వరగా వాటిని కల్పిస్తామని మంత్రి తెలిపారు. లోకేష్ ముఖచిత్రంతో తాను వేసిన డ్రాయింగ్ ను ఈ సందర్భంగా ఓ విద్యార్థిని మంత్రికి బహుకరించింది. ప్రభుత్వం కొత్తగా ఇస్తున్న యూనిఫామ్స్, బ్యాగ్స్ నాణ్యతపై మంత్రి లోకేష్ ఆరా తీశారు. గతంకంటే ఇప్పుడు బాగున్నాయని, బ్యాగుల సైజ్ కొంచెం పెంచాలని విద్యార్థినులు సూచించారు. ఇంటర్నల్ ఎసెస్ మెంట్ కోసం కొత్తగా ఇస్తున్న బుక్ లెట్స్ బాగున్నాయని తెలిపారు. సోషల్ స్టడీస్ లో నాలుగు బుక్స్ ఉన్నాయని, వాటిని రెండింటికీ కుదించాలని కోరారు. ఇంగ్లీషు టెక్స్ట్ బుక్, సప్లిమెంట్ కలిపి ఒకే బుక్ గా ఇస్తే బాగుంటుందని చెప్పారు. తమకు ఆర్ఓ తాగునీటిని అందించాలని కోరగా, మంత్రి అక్కడికక్కడే ఆదేశాలు జారీచేశారు. డిసెంబర్ కన్నా



సిలబస్ పూర్తవుతుంది, మీరంతా కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి, ఈసారి మీకు మాత్రమే కాదు, నాకు కూడా పరీక్షేనని అన్నారు.

**విద్యార్థి గంగిరెడ్డికి లోకేష్ అభినందన** సికె దిన్నె స్కూలు తరగతి గదులను సందర్శించినపుడు గంగిరెడ్డి గణేష్ రెడ్డి అనే పదోతరగతి విద్యార్థికి చెందిన నోట్ బుక్ ను చూసిన లోకేష్... చేతిరాత చాలా బాగుందంటూ ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాత స్కూలు ప్రధానోపాధ్యాయిని శోభారాణితో మంత్రి లోకేష్ సమావేశమై విద్యాప్రమాణాల మెరుగుదలకు సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ బుక్స్ వల్ల విద్యార్థులు రివిజన్ చేసుకోవడానికి బాగుంది, అయితే ఆ పుస్తకాలన్నీ టీచర్లు ఇంటికి తీసుకెళ్లి దిద్దడం కష్టంగా ఉందని అంటూ సైజు తగ్గించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గత ఏడాదికాలంగా విద్యారంగంలో ఎన్నో సంస్కరణలు తెచ్చాం, పారదర్శకమైన విధానాలను అమలు చేస్తున్నాం, ఒక్క పిటిఎం తప్ప మరేఇతర విద్యేతర భారాన్ని టీచర్లపై మోపడంలేదు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను కన్నబిడ్డల్లా భావించి వారికి మెరుగైన విద్యనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్ వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఎమ్మెల్యేలు పుత్తా చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డివారి మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డు తప్పనిసరి



**చేజర్ల సెప్టెంబరు 02 (వార్తాప్రభ)** మండలంలోని కౌలు రైతులు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డ్స్ పొందాలని చేజర్ల మండల వ్యవసాయ అధికారి బి.జోష్న తెలిపారు.మండలంలోని చేజర్ల మడపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు వేసిన పంటలను పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడుతూ భూమి లేని కౌలు రైతులు సిసిఎస్ కార్డు పొందడం వలన ప్రభుత్వ పథకాల రాయితీని పొందవచ్చని తెలిపారు.అందువలన కౌలు రైతులు తప్పనిసరిగా సిసిఆర్ కార్డు పొందాలని ఆమె సూచించారు.కార్డు పొందుటకు స్థానిక వీఆర్వో ను సంప్రదించి రైతు ఆధార్ కార్డు పాస్ ఫొటో సైజ్ ఫోటో కౌలు రాసుకున్న పత్రంతో వీఆర్ఓ లాగిన్ ద్వారా పొందవచ్చునని ఆమె తెలిపారు. అలాగే రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాల్సిందిగా ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాతవిఏయేలు మేఘన చెంచయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# దంపతుల చేతివాటం.

### ముద్దాయిల నుండి పోలీసులు 20 లక్షల బంగారం రికవరీ.

**మచిలీపట్నం సెప్టెంబర్ 02:** :(వార్తా ప్రభ ప్రతినిధి) మంచితనం ముసుగులో తెలిసిన వారి ఇంటి వద్ద దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిలను అదుపులోనికి తీసుకున్న కృష్ణా జిల్లా పోలీసులు. దొంగతనానికి పాల్పడిన నిందితులు భార్యాభర్తలు. చల్లపల్లి, పెడన, పెనమలూరు గ్రామాలలో దొంగతనం చేశారని తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను ఎస్పీ ఆర్ గంగాధరరావు వివరించారు.మంచి మాటలు, ఇరుగుపొరుగు పరిచయం పేరుతో స్నేహ సంబంధాలను మెరుగుపరచుకొని, వారి యొక్క విలువైన వస్తువులు ఎక్కడ భద్రపరుస్తారో గమనిస్తూ, వారూ ఇంటి వద్ద లేని సమయంలో అనుమానం రాకుండా దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులను చల్లపల్లి పోలీసు లు అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి ప్రాపర్టీని రికవరీ చేశారు. ఈ కేసు సంబంధించి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల సమావేశ



మందిరంలో అవనిగడ్డ డి.ఎస్.పి టి.విద్య శ్రీ తో కలిసి ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశపెట్టారు.షేక్ రహంతున్నీసా, షేక్ నజిబుల్లా ముద్దాయిల వద్ద నుండి సుమారు 20 లక్షల బంగారం రెండు లక్షల వెండిని రికవరీ చేశారు.

# ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

**మచిలీపట్నం సెప్టెంబర్ 02:** :(వార్తా ప్రభ ప్రతినిధి) పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారుమీ ముందుగా కేక్ కట్ చేసి అనంతరం సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. గరాల దిబ్బకు చెందిన యేసు రాజుకు మైత్రి ఫౌండేషన్ ఎన్ఆర్ఐ చలమలశెట్టి బాలాజీ సహకారంతో ఏర్పర్చిన కృత్రిమ కాలును అందజేశారు. కృత్రిమ చేతి కొరకు జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో దాతలు తమ వంతు సహకారం అందించి కృత్రిమ చేతి కొరకు లక్ష యాభై వేల రూపాయల ఖర్చును దాతలు విరాళ రూపంలో అందించారు. బండి రామకృష్ణ 50,000, కొరియర్ శీను బాసా వాసు 25000, మాదివాడ రాము10,000, డాక్టర్ నల్లమోతు రాధిక మాధవి 10000, పినిశెట్టి ఛాయాదేవి వేణు5,000, ధనలక్ష్మి 5000, కొట్టే వెంకట్రావు 10000, మోకా చిరంజీవి 5000, పినిశెట్టి కుమారి 2000 అందించారు. అనంతరం బండి రామకృష్ణ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు దాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులుశాంతి ప్రసాద్,గడ్డంరాజు,కొరియర్ శ్రీను,గళ్ళతిమోతి పిచ్చయ్య,వేణు,నరేష్,భాషి,సమీర్,రమేశ్,చిరంజీవి,సుదర్శన్, కొండామేస్త్రి,వాసు,వోకారవి,కూనపురెడ్డి ప్రసాద్,గణేశ్,రావెజ్యోతి,కోటి మంత్రి పృధ్వి,సంకులనాని, అనిల్, సాయి కృష్ణ, గణేష్, రాజేష్, భాస్కరరావు,




గంపల కృష్ణ, దేవనూరు వీరబాబు,ఉడుముల బుజ్జి,శ్రీనివాస్ వెంకటేశ్వరరావు, మురళి, లక్ష్మణ, రామారావు, గోపాల్, తిరుమలశెట్టిరాజు,శ్రీకాంత్,చంటి,సాయి, ధర్మ తేజ, మణిబాబు, సూర్య, గోపాలరావు, వీర మహిళలు పినిశెట్టి ఛాయాదేవి,గంపలభవాని, రాధికమాధవి,ధనలక్ష్మి, పినిశెట్టికుమారి, జనసేన పార్టీ డివిజన్ ఇన్చార్జిలు పంచాయతీ ఇన్చార్జిలు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం ఏర్పాటు

కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీ నేతలు





**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి తమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేస్తున్న పవన్ కళ్యాణ్ నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని, రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించబోతున్నారని తెలిపారు. ఇబ్రహీంపట్నం గాంధీ విగ్రహం వద్ద కూటమి నేతల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలియో శెట్టి శ్రీకాంత్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెరుకుమల్లి రాధిక,మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, కొండపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, జనసేన నేతలు యర్రంశెట్టి నాని, తదితరులు పాల్గొన్నారు.

# వై ఎస్ ఆర్ కు ఘన నివాళులు అర్పించిన వై సి పి నాయకులు

### ఆరోగ్య శ్రీ,ఫీజు రీయింబర్స్మెంట్ వై ఎస్ ఆర్ చలువే

### మాజీ ఎమ్ ఎల్ ఏ, ఎమ్ ఎల్ సి సోదరులు



**నందిగామ సెప్టెంబర్ 2 (వార్త ప్రభ):** మంగళవారం స్థానిక గాంధీ సెంటర్ లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నీ పురస్కరించుకొని మాజీ శాసన సభ్యులు డా: మొండితోక జగన్ మోహనరావు,ఏం ఎల్ సి డా: మొండితోక అరుణ్ కుమార్ లు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కంముందుగా మండలంలోని అంబారుపేట గ్రామంలో పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పాల్గొని రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ సెంటర్ లో అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు.

**ట్రాఫిక్ సమస్య –పేరుతో పోలీసులు** సెంటర్లో జరుగుతున్న రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమానికి అడ్డుకుని ఆటంకాలు సృష్టించారనీ వై సి పి నాయకులు ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ఆర్ ఈ పేరు ప్రతి పేదవాడి గుండె చప్పుడుగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఎన్ని ఆటంకాలు సృష్టించిన అడ్డంకులు కల్పించిన రాజశేఖర్ రెడ్డి గారి ప్రతిరూపం పతే వాడి గుండెల్లో నిలిచి ఉంటుందని వారు పేర్కొన్నారు.రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, పావలా వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు, రైతులకు విద్యార్థులకు అనేక వర్గాలకు మేలు చేశారని ఆయన బాటలోనే గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా పరిపాలన సాగించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేజర్లలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**చేజర్ల సెప్టెంబరు 02 (వార్తాప్రభ)** మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం చేజర్ల యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల జనసేన సీనియర్ నాయకుడు షేక్ నజీర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి 25 యూనిట్లు రక్తం సేకరించారు.అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి స్థానిక ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు.ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చదలవాడ హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జనసేనపార్టీ ఏ.ఎస్.పేట మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాష మరియు జన సైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.పవన్ కళ్యాణ్ అభిమానులు ఎం.సురేష్ షేక్ నజీర్ అహ్మద్ షేక్ షరీఫ్ షేక్ అప్రూవది షేక్ సుభాని వెంగబాబు రసూల్ సర్దార్ భద్రయ్య షేక్ మస్తాన్వలి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.స్థానికులు జనసేన కార్యకర్తలతో కలసి రక్తదానం చేయడం విశేషం.పవన్ కళ్యాణ్ పట్ల అభిమానులు చూపుతున్న ప్రేమ అభిమానం సమాజ సేవ పట్ల చూపిన నిబద్ధత ఈ వేడుకల ద్వారా మరోసారి స్పష్టమైంది.

## తెలంగాణ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఘన స్వాగతం.



**మచిలీపట్నం సెప్టెంబర్ 02:** :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలం లో జరిగే ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలికాప్టర్లో మంగళవారం మధ్యాహ్నం మచిలీపట్నం నగరంలోని జాతీయ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర జలవనరులు, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది.అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు ఓ ఎస్ డి ప్రకాష్, మచిలీపట్నం ఆర్డిఓ స్వాతి, తహసిల్దార్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ ,లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపర్తి సుబ్బారావు, స్థానిక నాయకులు బోలెం సాయిబాబు తదితర అధికారులు అనధికారులు మర్యాదపూర్వక పుష్పగుచ్చాలు, శాలువలతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.

## ఆత్మ విశ్వాసం ఎదుట తల వంచిన విధి...



**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 02:** :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆ దివ్యాంగుడి ఆత్మ విశ్వాసం ఎదుట విధి సైతం తల వంచింది. విధి వంచిస్తే...కాళ్లు రెండూ లేకపోయినా...ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. వీల్ చైర్లో ఎంతోమంది తనవంటి దివ్యాంగుల హక్కులను సాధిస్తున్నారు. కాళ్లు, చేతులు అన్నీ బాగుంటేనే పని చేయలేని ఎందరో ప్రబుద్ధులు ఉన్న ఈ సమాజంలో ఆయన హుందాగా బతుకుతూ....నిరుపేద వద్ధులకు అన్నం పెట్టే ఈ దివ్యాంగుడు సాటి యువకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఆయనే గుడ్లవల్లేరు మండలం మామిడికోళ్లకు చెందిన వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్. తన స్వగ్రామం మామిడికోళ్లలో వద్ధాప్య ఛాయలతో స్వచ్ఛమైన కల్మషం లేని మనసులతో ఆత్మీయత కొరకు ఎదురుచూసే హదయాలను నిత్యం ఆయన ఎంత బిజీగా ఉన్నా... పలకరిస్తున్నారంటే ఏ మాత్రం అతిశయోక్తి కాదు. వారిని అక్కున చేర్చుకునే నూతన ఆలోచనకు జీవం పోశారాయన. స్థానికంగా ఉండే నిరుపేద వద్ధులకు ఆహారాన్ని అందించేందుకు తన ఇంటినే ఏర్పాటు చేశారు. అందులో వంట చేసుకునేందుకు కావలసిన సరుకులు, బియ్యంతో సహా అన్ని సామాన్లు, కూరగాయలు ఉంటాయి. అలాగే వీరికి వైద్య పరీక్షలతో పాటు దుస్తుల పంపిణీని కూడా చేస్తున్నారు. త్వరలో గ్రామంలో వద్ధుల కొరకు తన భార్య రమాతో కలిసి ఆర్కే పౌండేషన్ ఆధ్వర్యంలో వద్ధాశ్రమాన్ని కూడా నిర్మిస్తున్నారు.

## రాం ప్రదీప్ కు కొలికపూడి అభినందనలు



**తిరువూరు, సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణానికి చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ విద్యార్థులలో ఇంగ్లీష్ అంటే భయం పోగొట్టడానికి క్లాస్ రూమ్ ఇంగ్లీష్ అనే పుస్తకాన్ని రాయడమే గాకుండా, దాతల సహకారంతో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు వాటిని పంపిణీ చేయడం అభినందనీయమని శాసన సభ్యులు కె. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కాలనీలో వివిధ సమస్యల అధ్యయనానికి పర్యటించిన ఆయన క్లాస్ రూమ్ ఇంగ్లీష్ పుస్తకాన్ని పరిశీలించి రాం ప్రదీప్ ను అభినందించారు.

## రైతులతో కలిసిపొలం పిలుస్తోంది కార్యక్రమం



**తిరువూరు, సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరువూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పి పద్మ మరియు ఎం. ఉదయ భాస్కర్ తహసీల్దారు తిరువూరు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏ ఓ పద్మ వరిలో ఆకుముడత పురుగు నివారణ చర్యలు తెలియచేయడం జరిగినది. యూరియా ఈరోజు నుండి మండలంలో యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులకు సమాచారం ఇచ్చిన తదుపరి యూరియా అమ్మకాలు జరపాలని సంబంధిత డీలర్లకు, సొసైటీ వారికి సూచనలు ఇవ్వడం జరిగిందని తెలియచేశారు. తహసీల్దారు మాట్లాడుతూ రైతులు యూరియా కొనుగోలు చేయడానికి వెళ్ళేటపుడు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకు రావాలని తెలియచేశారు. కౌలు రైతులు సిసిఆర్సి కార్డు జిరాక్స్ తీసుకు రావాలని సూచించారు. రైతుకు తాను సాగు చేసే పంట మరియు సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు అమ్మబడునని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఆర్ ఎస్ కె సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదు అట్టర్ ఫ్లాప్

***మాజీ మంత్రి జోగి రమేష్***

***కేతనకొండ లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి***





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02 (వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్ హాజరయ్యారు. మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా స్వచ్ఛందంగా వర్ధంతి నిర్వహించి మహానేతను స్మరించుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు 16 నెలలలోనే మహానేత వైయస్సార్ కొడుకు జగనన్న పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అని చెప్పుకొని భ్రమ పడుతున్నారని వాస్తవానికి అవి అట్టర్ ఫ్లాప్ అని ఎద్దేవా చేశారు. జగనన్న ప్రభుత్వం ఉంటే తమకు మంచి జరగదని మహిళలు, విద్యార్థులు అన్ని వర్గాల వారు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సాంకేతికలపై విద్యార్థులకు రెండు వారాలు కార్యశాల




**తిరుపతి:సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి – కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు అంతర్జాతీయ సాంకేతికతలపై రెండు వారాలు పాటు శిక్షణ తరగతులు ప్రారంభించారు. విద్య మరియు ఉపాధి మధ్య అంతర్యాన్ని తగ్గించే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజైన మంగళవారం ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ ఐ సి టి – అకాడమీ వారిచే శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐసిటి అకాడమీ అధినేత ఎస్. దినకర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు భావ ప్రసార నైపుణ్యాలు మరియు అంతర్జాతీయ సాంకేతికలపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా వ్యక్తిత్వ వికాస ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ తరగతులు విద్యార్థుల ఉపాధి అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ గణేష్, విభాగ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ విద్యాశాఖ అధికారి జి.ఇందిర బాధ్యతలు స్వీకరణ



**చేజర్ల సెప్టెంబరు 02 (వార్తాప్రభ)** మండల విద్యాశాఖాధికారి –1 గా శ్రీమతి జి.ఇందిర మంగళవారం చేజర్ల లోని విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో సరైన విద్య అందించే దిశగా నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు బోధించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు. ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని ఆ దిశగా ఉపాధ్యాయులకు సూచనలు చేస్తామని ఆమె పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా చూస్తానని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి.- సీతా రామాంజనేయ రాజు..



**కృత్తివెన్ను సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వం మరియు భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించే సంచార చికిత్స ప్రోగ్రాం లో భాగంగ మంగళవారం కృత్తివెన్ను మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో కృష్ణాజిల్లా 104 జిల్లా అధికారి సీత రామాంజనేయ రాజు ఆధ్వర్యంలో వచ్చిన ప్రజలకు బిపి,షుగర్, సీజనల్ వ్యాధుల గురించి, పరిసరాల పరిశుభ్రత గురించి, ఆహారపు అలవాట్లు గురించి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అవగాహన సదస్సులో వైద్య సిబ్బంది మరియు 104 సిబ్బంది పాల్గొనడం జరిగింది....

# ప్రభుత్వం అందిస్తున్న బియ్యం ను సద్వినియోగం చేసుకోవాలి

***ఎఫ్ సి ఐ మేనేజర్ మల్లిఖార్జున రావు***



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 2(వార్తాప్రభ)**పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ తో కూడిన రేషన్ బియ్యం ను అపోహలకు తావు లేకుండా సద్వినియోగం చేసుకోవాలని భారత ఆహార సంస్థ హనుమాన్ జంక్షన్ గిడ్డంగి మేనేజర్ డాక్టర్ పి వి మల్లికార్జునరావు తెలిపారు. మంగళవారం బాపులపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎఫ్ సి ఐ ఆధ్వర్యంలో ఫోర్టిఫైడ్ రైస్ పై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. పోషక విలువలతో కూడిన బియ్యం ను అందించాలనే ఉద్దేశంతో ఫోర్టిఫైడ్ రైస్ ను 1శాతం కలిపి కేంద్ర ప్రభుత్వం బియ్యంను అందిస్తుందన్నారు. అనేక అనుమానాలతో బియ్యం దుర్వినియోగం చేస్తున్న పేద ప్రజల్లో ఫోర్టిఫైడ్ రైస్ పట్ల అవగాహన పెంచాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు జింకా నలగామరాజు ఎఫ్ సి ఐ సిబ్బంది మల్లికార్జున రెడ్డి, గౌరీ శంకర్, వంశీకృష్ణ, వినోద్ కుమార్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు .

## లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి-ఎన్ సి హెచ్ శ్రీనివాస్




**మైలవరం:సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి)**లేబర్ కోడ్స్ ను రద్దు చేసి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిఐటియు మైలవరం మండల మహాసభ స్థానిక సీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మహాసభ జెండాను డి.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎన్ సి హెచ్ శ్రీనివాస మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును ప్రారంభించాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 15 వేలుఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలని, ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆటో కార్మికులకు వాహన మిత్ర కింద రూ. 25 వేలు ఇవ్వాలని,అన్ని రంగాలలోని కార్మికులకు సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.కమల, జిల్లా కార్యదర్శి మహేష్, మండల కార్యదర్శి సిహెచ్. సుధాకర్, మండల కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఆర్.ఆర్.వి.పుష్పకుమారి, సిహెచ్.శారద, పి. జ్యోతి, వీరమ్మ, చంటి, విజయ్, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లెక్కలు చెప్పిన తహసీల్దార్ శాంతి లక్ష్మి



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 2( వార్త ప్రభ ):**: మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం తహసీల్దార్ శాంతి లక్ష్మి తనిఖీలు చెప్పటారు విద్యార్థుల తో మాట్లడి వారికి చదువులు ఎలా సాగుతునాయో అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఆమె విద్యార్థులకు కూడికలు, తీసివేతలు వంటి లెక్కలను పాఠాల రూపంలో బోదించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాటలతో స్ఫూర్తి పొందిన విద్యార్డులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఇబ్రహీంపట్నంలో వైసీపీ వర్సెస్ జనసేన

***పోటాపోటీ కార్యక్రమాలతో స్వల్ప ఉద్రిక్తత***

***- వైఎస్సార్ చిత్రపటం తొలగించేందుకు జనసేన యత్నం***

***వైఎస్సార్ బ్యానర్ పైన మ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు బ్యానర్ తో వేడుకలు***



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, సినీ నటుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు ఉద్రిక్తతకు దారితీశాయి. వైఎస్సార్ చిత్రపటాన్ని తొలగించి పవన్ కళ్యాణ్ చిత్రపటం ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహించాలని జనసైనికులు ప్రయత్నించడంతో వైసీపీ శ్రేణులు అడ్డుకున్నారు. ఇటు వైసీపీ, అటు జనసేన కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం తొలుత రింగ్ సెంటర్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వైసీపీ శ్రేణులు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జనసైనికులు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించేందుకు అక్కడికి వచ్చారు. వైఎస్సార్ చిత్రపటాన్ని తొలగించి పవన్ కళ్యాణ్ చిత్రపటంతో వేడుకలు నిర్వహించేందుకు ప్రయత్నించడంతో వైసీపీ శ్రేణులు నిలువరించారు. రెండు పార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుని ఉద్రిక్తతకు దారితీసింది. రంగప్రవేశం చేసిన పోలీసులు వైసీపీ, జనసేన పార్టీ కార్యకర్తలకు సర్దిచెప్పారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం ముగియడంతో వైసీపీ శ్రేణులను అక్కడి నుంచి పంపించేశారు. అనంతరం జనసైనికులు వైఎస్సార్ చిత్రపటంపై పవన్ కళ్యాణ్ చిత్రపటం పెట్టి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కాగా దీనిపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఒకే రోజు రెండు పార్టీల కార్యక్రమాలు ఒకేచోట నిర్వహించాల్సి వస్తే ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయని, వాటిని అంత సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ సమాధానమిచ్చారు.

**జనసేనవి పిల్ల చేష్టలు: జోగి** జనసైనికులు పిల్ల చేష్టలు చేస్తున్నారని మాజీ మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం రింగ్ లో జరిగిన ఘటనపై ఆయన కేతనకొండలో మీడియాతో మాట్లాడారు. రింగ్ సెంటర్ గాంధీ బొమ్మ నాడు కాంగ్రెస్, నేడు వైఎస్సార్ కాంగ్రెస్ కు అడ్డా అన్నారు. ఇక్కడ అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అధికారం ఉందని జనసేన కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటాన్ని మూసివేసి పవన్ కళ్యాణ్ చిత్రపటం ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు. వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టే విధంగా జనసైనికులు వ్యవహరించారని చెప్పారు. వారికి పోలీసులు వత్తాసు పలికారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పేదల ఆత్మబంధువు దివంగత నేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి

***రాష్ట్ర ఎంపిపి సంఘం అధ్యక్షులుమార్కాపూడి,గాంధీ నివాళి***



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 2( వార్తే ప్రభ)** మహానేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పాలిట పెన్నిధి,దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని పెనుగంచిప్రోలు పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంపీపీల సంగం అధ్యక్షులు మార్కపుడి గాంధీ ,పెనుగంచిప్రోలు మండల జడ్పిటిసి సభ్యులు వూట్ల నాగమణి,ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో బడుగు బలహీన వర్గాల వారి కోసం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ, బియ్యం కార్డులు, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్, బ్యాంక్ లో రుణాలు,ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక వై ఎస్ ఆర్ కె దక్కుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ,జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి గడేటి వెంకటరత్నం ,నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు ,నియోజకవర్గ ట్రెడ్ యూనియన్ నాయకులు మెండెం రామారావు, మాజీ నియోజకవర్గ ఏ.ఎల్.ఓఈటూర వెంకటేశ్వర రావు మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి సోమయ్య ,మండల యూత్ అధ్యక్షులు కోయ బాబి ,మాజీ ఆర్.బి.కే చైర్మన్ చుంచు బెనర్జీ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు రవి ,గ్రామ యూత్ అధ్యక్షులు మల్లబోయిన సైదులు ,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నందిగం నరేష్ ,గ్రామ ప్రధాన కార్యదర్శి గజం నాగేంద్ర ,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బొజ్జా సాయి ,పెనుగంచిప్రోలు గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు చింతమాల రాంబాబు ,గ్రామ ప్రచార కమిటీ అధ్యక్షులు వేముల గోవర్ధన్ ,గ్రామ ట్రేడ్ యూనియన్ నాయకులు చింతమాల హరి ,గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దారా గౌతమ్ ,11 వ వార్డు నెంబర్ చేని సునీత ,గ్రామ సీనియర్ నాయకులు గజ్జి నరసింహారావు , దార వెంకటేశ్వర్లు ,చింతమల శ్రీను ,చిన్న గోపి, యూత్ నాయకులు చేని రాజేష్ ,బీమవరపు సాయి ,కొలుసు సాయి తదితరులు పాల్గొన్నారు.

## వేలాడే కేబుళ్లు మృత్యుశృంఖిలాలు

**(సి.హెచ్.ప్రతాప్)**

మన దేశంలో ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యుద్ఘాతానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో సడలిపోయిన విద్యుత్ తీగలు, రహదారులపై పడివున్న కేబుళ్లు, వర్షాకాలంలో నీటిలో మునిగిపోయిన విద్యుత్ వైర్లు – ఇవన్నీ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో వరుసగా జరిగిన విద్యుద్ఘాత ఘటనలు ఈ సమస్యకు తీవ్రతను మళ్లీ గుర్తుచేశాయి. రామంతాపూర్‌లో శోభాయాత్ర సందర్భంగా ఒక భారీ బొమ్మ విద్యుత్ తీగలకు తాకి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన రేపింది. ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యాన్ని నిలదీశారు. ఈ ప్రమాదంపై తెలంగాణ హైకోర్టు సీరియస్‌గా విచారణ ప్రారంభించింది. "బాధ్యత వహించాల్సిన వారు ఎవరు?" అనే ప్రశ్నను కోర్టు నేరుగా ప్రభుత్వ యంత్రాంగానికి ఉద్దేశించింది. బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టడం మానుకుని, అసలు కారణాలను బయటపెట్టాలని ఆదేశించింది. అనుమతిలేని కేబుల్స్‌ను వెంటనే తొలగించాలని, కొత్త కనెక్షన్లు ఇవ్వాలంటే కచ్చితమైన అనుమతులు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. హైదరాబాద్ నగరంలో వేలాది కిలోమీటర్ల పైవైర్లు ప్రమాదకరంగా వేలాడుతూ ఉన్నాయి. విద్యుత్ తీగలతో పాటు టెలికాం, ఇంటర్నెట్, కేబుల్ టీవీ తీగలు కూడా కుప్పలుగా పోతూ ఉన్నాయి. వర్షాకాలంలో ఇవి మరింత ప్రాణహానికరంగా మారుతున్నాయి. ఈ పరిస్థితిని తొలగించడానికి అండర్‌గ్రౌండ్ కేబుల్స్‌ను విస్తృతంగా అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. పాతబడ్డ తీగలను వెంటనే మార్చి, రోడ్లపై పడివున్న లేదా సడలిన కేబుల్స్‌ను తక్షణమే తొలగించి, వర్షాకాలానికి ముందు ప్రత్యేక తనిఖీలు చేయడం అత్యవసరం. కొత్త లైన్లు వేసేటప్పుడు భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేసి, అండర్‌గ్రౌండ్ విధానాన్ని ప్రోత్సహించాలి. ప్రజల్లో అవగాహన పెంచడం కూడా ముఖ్యం. తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపిస్తే వాటిని తాకకూడదని, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం పెంపొందించాలి. మున్సిపాలిటీలు, పంచాయతీలు ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలి. అదేవిధంగా ఆటోమేటిక్ ట్రిప్పింగ్ సిస్టమ్స్, స్మార్ట్ సెన్సర్లు వాడి విద్యుత్ లీకేజీని గుర్తించి వెంటనే సరఫరా నిలిపివేయడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చు. విద్యుత్ మన జీవితానికి అవసరం అయినప్పటికీ, నిర్లక్ష్యం ప్రాణనష్టానికి కారణమవుతుంది. అధికార సంస్థలు బాధ్యతారహితంగా ప్రవర్తించడం వల్లే ఇలాంటి విషాదాలు పునరావృతమవుతున్నాయి. కేవలం నిరసనలు, భరోసాలు సరిపోవు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే అధికారులను కఠినంగా శిక్షించాలి, వారిని చట్టపరంగా బాధ్యత వహించేలా చేయాలి. హైకోర్టు ఇప్పటికే సూచించినట్లుగా, తప్పించుకునే ప్రయత్నాలకు తావివ్వకూడదు. బాధ్యతను నెట్టేసే ధోరణి ఆగిపోవాలి. విద్యుద్ఘాత మరణాలను నివారించడానికి ప్రభుత్వం, విద్యుత్ శాఖ, టెలికాం సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రజలు %–% అందరూ కలసి ముందుకు రావాలి. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తేనే ఇలాంటి విషాదాలు తగ్గుతాయి. ప్రతి ప్రాణం విలువైనది. కాబట్టి విద్యుత్ కేబుల్స్ మరణపు ఉచ్చులుగా కాకుండా, సురక్షిత జీవనానికి మార్గదర్శకాలు కావాలి.

## గణేష్ మహారాజ్ కి 6 అడుగుల సైకిల్ బ్రాండ్ అగరబత్తి తో ధూపం



**నందిగామ సెప్టెంబర్ 2 (వార్త ప్రభ)** శ్రీ సీతారామాంజనేయ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మట్టి వినాయకుడి విగ్రహం ముందు మంగళవారం సైకిల్ బ్రాండ్ అగరబత్తి వారి ఆర్థిక సహాయంతో స్థానిక డిస్ట్రిబ్యూటర్ మువ్వల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆరడుగుల సైకిల్ బ్రాండ్ అగర్బత్తిని వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం కమిటీ సభ్యులు సైకిల్ బ్రాండ్ మేనేజర్ ను ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## కూరగాయల మార్కెట్ వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నందిగామ సెప్టెంబర్ 2 (వార్త ప్రభ:** మంగళవారం స్థానిక పాత కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన శ్రీ సీతారామాంజనేయ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ అన్నదాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు.

## ప్రవీణ ఆనంద్ ను అభినందించిన ఎమ్మెల్యే



**నందిగామ సెప్టెంబర్ 2 వార్త ప్రభ** రాష్ట్ర మీట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన ఇంటిమాల ప్రవీణ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ శాసనసభ్యురాలు సౌమ్యను మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. స్టేట్ మీట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన ప్రవీణ ఆనంద్ ను సౌమ్య దృశ్యాలువతో సత్కరించి అభినందించారు.

# జి.కొండూరులో ఘనంగా వై యస్ ఆర్ వర్ధంతి

-వైకాపా నాయకులతో కలిసి డా"వై.యస్. రాజశేఖర్ రెడ్డి నివాళులర్పించిన జోగి రమేష్





**జి.కొండూరు,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధంతి కార్యక్రమానికి మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భం గా పులివాగు వంతెన వద్ద ఉన్న వై.యస్.ఆర్ విగ్రహానికి జోగి రమేష్ స్థానిక వైసీపీ నాయకుల తో కలిసి పులమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వేముల కొండ తిరుపతిరావు,ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, జి.కొండూరు మండల పార్టీ కన్వీనర్ జడ రాంబాబు, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు, గ్రామ సర్పంచ్ మండల అరుణ,ఉమ్మడి ప్రసాద్ , వంగూరి ప్రసాద్ ,పిన్నిబోయిన శ్రీదేవి,వంగూరి కుమారి,వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రతాప్ , నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు మందా నోవా ,నియోజకవర్గ పంచాయితీ రాజ్ అధ్యక్షు లు,పసుపులేటి రమేష్ ,నియోజకవర్గ బూత్ విభాగం అధ్యక్షులు చెన్నూరు సుబ్బారావు, పజ్జూరు తిరుపతిరావు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది

● విద్యార్థులు పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకోవాలి ● సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్





**రామచంద్రపురం,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత, పర్యావరణ శాఖ మాత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మన ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులైన జనసేన కార్యకర్తలు, పాతకోట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్లు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. చదువు వల్ల కలిగే ఉపయోగాలు తెలియచేసి, ఆడపిల్లలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని, బాగా చదువుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని ఆదర్శవంతమైన పౌరులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అదేవిధంగా స్కూలు ప్రధానోపాధ్యాయులను అడిగి స్కూల్ అవసరాలను తెలుసుకొని కూలిన ప్రవారీ గోడను సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా నిర్మించే విదంగా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజన వంటశాలను పరిశీలించి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా రెండు గ్యాస్ స్టవ్ లను అందించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జలయజ్ఞ ప్రదాత వైయస్సార్



**తిరువూరు,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** దివంగత మహానేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా మహానేతగా YSR నిలిచి పోయారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, 108, 104, ఉచిత విద్యుత్,జలయజ్ఞం ఇలా ఎన్నో బృహత్తర పథకాలు చేపట్టిన ఘనత మహానేతకి దక్కింది అన్నారు. తనయుడు వైయస్ జగన్ తండ్రి బాటలో పయనిస్తూ సంక్షేమ సారథిగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పించడం జరిగింది.

# ధ్యానంతో ఆత్మానందం...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** ధ్యానంతో ఆత్మానందం పొందవచ్చునని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్ అన్నారు. బ్రహ్మర్షి పితామహ పత్రిజీ దివ్య ఆశీస్సులతో మంగళవారం గుడ్లవల్లేరు ఆత్మ విద్య పిరమిడ్ ధ్యాన మందిరం 4వ పిరమిడ్ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుతుకున్నారు. ముఖ్య అతిథిగా బ్రహ్మర్షి జక్కా రాఘవరావు హాజరైన ధ్యాన ప్రియులకు ఉపదేశం చేశారు. గుంటూరు ధ్యాన రత్న లక్ష్మణరావు, కష్ణాజిల్లా ప్రెసిడెంట్ రాజకుమారి, పిరమిడ్ నిర్మాణ కర్త ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర విత్తనాలతో అమెరికాలో సాగు



**విస్సన్నపేట,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 1981- 82 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ గా సేవలందిస్తూ ఆంధ్ర విత్తనాలతో వ్యవసాయం చేస్తూ పరిసర ప్రాంత వాసులకు కూరగాయలు అందిస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే స్థానిక హై స్కూల్ లో డ్రిల్ మాస్టర్ గా దివంగత నాగేశ్వరరావు పీఈటి పున్నమ్మ దంపతుల కుమారుడు జివిడి ప్రసాద్ ప్రకృతి సిద్ధ మైన ఎరువులతో కూరగాయలు పువ్వులు సాగు చేసి పరిసర ప్రాంత వాసులకు అందిస్తూ ఉండటం పట్ల సర్వత్రా వర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైఎస్సార్ పింఛను పెంపుతో పేదలకు జీవం...



**గుడ్లవల్లేరు,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** పేదరికంలో ఉన్న వద్ధాప్య, వితంతు, వికలాంగులకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి రూ.70నుంచి రూ.200కు పెంపొందించిన ప్రభుత్వ పింఛనుతో జీవం పోశారని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ అన్నారు. మంగళవారం మామిడికోళ్లలోని మహానేత వర్ధంతిని పురస్కరించుకుని వైఎస్సార్ విగ్రహానికి ఆయన గ్రామస్తులతో పాటు నివాళులర్పించారు. గతంలో గ్రామంలో ఎవరైనా చనిపోతేనే పింఛనును ఇచ్చే విధంగా పాలన ఉండేదని గుర్తు చేశారు. వైఎస్సార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ పింఛన్లు ఇచ్చి గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారన్నారు.

# మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం ధ్యేయం -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

-మైలవరంలో స్త్రీశక్తి పై కృతజ్ఞతా ర్యాలీ, విజయోత్సవ సభ.





**మైలవరం,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** మహిళల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని, శక్తి పథకం ఎటువంటి తారతమ్యాలు లేకుండా రాష్ట్రంలోని ప్రతి మహిళను లబ్ధిదారురాలిగా మార్చిందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు.స్త్రీశక్తి పథకం అమలు చేయటాన్ని హర్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మైలవరం పట్టణంలో బస్టాండ్ నుంచి ప్రధాన కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు మహిళా సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంగళవారం భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎస్ వి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.స్త్రీ శక్తి మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు.ఈ పథకంతో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు.ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రతి మహిళకు సగటున నెలకు రూ.1,500 నుంచి రూ.3,000లకు పైగా ప్రయోజనం కలుగుతుందన్నారు.తల్లికివందనం, దీపం-ఉచిత గ్యాస్, స్త్రీ శక్తి, మహాశక్తి ఇలా ప్రతి పథకంలోనూ మహిళలను ప్రధాన భాగస్వాము లు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో కపట నాటకాలు ఆడి, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని పూర్తి గా నిర్లక్ష్యం చేసిందన్నారు.దీనివల్ల ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధిలో వెనకబడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా పింఛన్లు రూ.3,500 కోట్లు, ఉచిత బస్సు ప్రయాణానికి ఏడాదికి రూ.2000 కోట్లు, తల్లికి వందనంకు రూ.10 వేల కోట్లు, ఇంకా అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తదితర పథకాలకు కోట్లాది రూపాయలను సమీకరించి ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు, ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. కేక్ కట్ చేసి అభిమానులు..

● జనసైనికులను ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** కూటమి శ్రేణుల్లో స్ఫూర్తి నింపుతూ సామాజిక సేవకుడిగా, ప్రజా నాయకుడిగా పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమాలు ఎనలేనివని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. గుడివాడ పట్టణంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసైనికులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని అభిమానులు మరియు జనసైనికులను ఉత్సాహపరిచారు. ముందుగా జనసేన పార్టీ సెంట్రల్ జోన్ నాయకులు సందు పవన్ ఆధ్వర్యంలో గుడివాడ టిడ్కో కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని డిఎస్పి ధీరజ్ వినీల్ తో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించి.. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం గుడివాడ ఏలూరు రోడ్డులోని వెంకటేశ్వర రెస్ట్ హౌమ్ లో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి నాయకులకు వినిపించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను ఎమ్మెల్యే రాము అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన చేసే గొప్ప పనుల ద్వారా రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలతో పాటుగా, యావత్ టిడిపి శ్రేణుల మనసులు కూడా గెలుచుకున్నారన్నారు. రాజకీయాల్లో విలువలకు పట్టం కట్టే గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుడివాడ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజల త్రాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లిన గంటల వ్యవధిలోనే... 43 గ్రామాల ప్రజల నీటి సమస్యను పరిష్కరించి వారి దాహార్తిని తీర్చిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, జనసేన జోన్ నాయకులు సందు పవన్, కూటమి నాయకులు లింగం ప్రసాద్, జగన్మోహన్ రావు, సాంబయ్య, వాసే మురళి, మజ్జి నాగరాజు, సాయన రాజేష్, వేమూరు త్రినాథ్, గోకవరపు సునీల్, నిమ్మగడ్డ సత్యసాయి, యార్లగడ్డ సుధారాణి, కొలుసు రాజా, లోయ శివాజీ, ఏసు పాదం, సింగరాల రాధాకృష్ణ, వసంతవాడ దుర్గారావు, ఇమాన్యుల్, కర్రే వెంకటగిరి, పాండు, శ్రీనివాసరావు, సల్మాన్ రాజ్, మౌలాలి, నిరంజన్, మాదాల సునీత, రోజా రమణి, రమాదేవి, రామలక్ష్మి.. తదితరులు పాల్గొన్నారు.

**భారత వికాస్ పరిషత్ వారి అధ్వర్యంలో.. :** డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శిరీష స్పెషల్ స్కూల్ -చౌదరిపేట నందు భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ వారి అధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం ఘంటా చైతన్య వితరణతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక, సభ్యులు ఘంటా చైతన్య, రూప్ చాంద్ జైన్, కొమ్ము వెంకటేశ్వర్లు, ఈశ్వర, స్వామి రామ్మోహన్, డా. రాధ కృష్ణ, తిరుపాల్ గుప్తా, అర్జా ప్రసాద్, బ్రహ్మాజీ, లక్కీ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ఏడో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్ర మహోత్సవాలు.. శ్రీ నాట్య గణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు..





**గుడివాడ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం శ్రీ నాట్య గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ఎనిమిదవ రోజు బుధవారం శ్రీ లక్ష్మీ గణపతి అలంకారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారని కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలియజేశారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

**వినాయకుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి.. :** గుడివాడ పట్టణ బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆ వినాయకుడి దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపైన ఉండాలనీ ఆకాంక్షించారు. గత రెండు సంవత్సరాలుగా శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తులను.. ముఖ్యంగా యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరి జగన్మోహనరావు, మాటూరి రంగనాథ్, ప్రపంచ అర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్ మరియు ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు కాళేపల్లి పవన్‌కుమార్, ముప్పిడి నాగరాజు, మండల బాలకృష్ణ, మండల మురళీ, అజయ్, వాసు, సంపత్, రమణ మరియు బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తులు.. తదితరులు పాల్గొన్నారు.

# జన్మ సార్థకత వై ఎస్ కే చెల్లింది : వైసిపి నాయకులు



**గుడివాడ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు తొలుత వైయస్ విగ్రహానికి ఘన నివాళులర్పించాయి. నాయకులు మండలి హనుమంతరావు మాట్లాడుతూ పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు జలయజ్ఞంతో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడు పాలనలోనే కాదు.. స్నేహంలోనూ, సాయంలోనూ వై.ఎస్.ది ఓ అరుదైన వ్యక్తిత్వం. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం అని కొనియాడారు. నాయకులు పాలేటి చంటి మాట్లాడుతూ ప్రజల బాగు కోరిన పాలకుడు.. ఆరోగ్య శ్రీ, 108 వంటి అద్భుతమైన కార్యక్రమాల ద్వారా దివంగత వైయస్ఆర్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచారని, పేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేయించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఘనత వైయస్సార్ దే అని అన్నారు. ఆయన సంక్షేమ పథకాల స్ఫూర్తితో మన దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ఇతర దేశాలూ ఆరోగ్య శ్రీ వంటి పథకాలు ప్రవేశపెట్టాయన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి మాట్లాడుతూ దివంగత మహానేత స్వర్గీయ రాజశేఖర రెడ్డి పరిపాలన ఒక స్వర్ణయుగం లాంటిదని ఆయన పరిపాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వున్నారని పేద ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన అపర భగీరథుడు, జల యజ్ఞం సృష్టికర్త, ఆరోగ్య శ్రీ ప్రదాత, విధ్యాదాత, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్మెంట్ ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విక్టర్ మాట్లాడుతూ విశ్వసనీయతకు, మంచితనానికి మారుపేరు డాక్టర్ వైయస్ఆర్ అన్నారు. 16 ఏళ్ల తర్వాత కూడా ప్రజలకు వైయస్ఆర్ పై ఉన్న అభిమానం చెక్కుచెదర్లేదని, తెలుగు నేలపై ఆయన పేరు, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు అజరామరంగా కీర్తింపబడతాయని పేర్కొన్నారు. మైనార్టీ నాయకులు సయ్యద్ మాట్లాడుతూ ముస్లింలకు ప్రభుత్వ విద్య ఉద్యోగ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వారిదేనని, వారు చనిపోయేటప్పుడు కూడా ప్రజల సంక్షేమం కొరకు పాటు పడ్డారని, రాజన్న భౌతికంగా మన ముందు లేకపోయిన తెలుగు ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మైలవరంలో ఘనంగా వై యస్ ఆర్ వర్ధంతి

-వైసీపీ నేతలతో కలిసి డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించిన జోగి రమేష్





**2జి.కొండూరు,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** నియోజకవర్గ కేంద్రమైన మైలవరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధంతి కార్యక్రమానికి మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ జోగి రమేష్ ముఖ్యఅతిథి గా విచ్చేశారు.ఈ సందర్భంగా తిరువూరు రోడ్ లోని సంఘమిత్ర థియేటర్ ఎదురుగా ఎల్ హెచ్ ఆర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న వై.యస్.ఆర్ విగ్రహానికి జోగి రమేష్ స్థానిక వైసీపీ నాయకుల తో కలిసి పులమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టారని గుర్తు చేశారు. ఇంటింటికి రేషన్, ఇంటింటికి పెన్షన్ అందించడంతోపాటు 30 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి జగనన్న కాలనీలు నిర్మించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.జగన్ ను ఓడించడం కోసం మూడు పార్టీలు ఏకమై కుట్రలు కుతంత్రాలు అన్నారని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి నిండా నెల సంవత్సరం ఆరు నెలలు కాకముందే ప్రజలు విసిగి వ్యాసారి పోయారని జగనన్న ఉంటే బాగుండును అని అనుకుంటున్నారని జోగి రమేష్ పేర్కొన్నారు. జగనన్న ఉంటే ప్రతి నెల బటన్ నొక్కేవాడ అకౌంట్లో డబ్బులు పడేవని తెలిపారు.నేడు మైలవరంలో స్త్రీ శక్తి పథకం కృతజ్ఞత ర్యాలీ కి మహిళలు ఆసక్తి చూపటం లేదని అయినా ర్యాలీకి బలవంతంగా తీసుకొస్తున్నారని జోగి రమేష్ ఆరోపించారు. చంద్రబాబు మోసాన్ని అక్కా చెల్లెమ్మలు భరించ లేకపోతున్నారని అన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని జోగి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, వేములకొండ తిరుపతిరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు, ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి, మండల పార్టీ అధ్యక్షులు గర్నెపూడి వెంకట్రావు, అప్పిడి సత్యనారాయణ రెడ్డి, గరికపాటి శ్రీదేవి, చామల సీతారామిరెడ్డి, వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**-జనసేన, టీడీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**






**జి.కొండూరు/మైలవరం,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** ఏపి డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ వ్యవస్థాపకులు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఘనంగా నిర్వహించా రు.ఈ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. జి.కొండూరు, మైలవరం, వెల్వడం గ్రామాల్లో జనసేన నాయకులతో కలిసి కేకులను కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలనే దృఢమైన ఆశయం తో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నెలకొల్పారని అన్నారు.ప్రవహించే ఉత్తేజం పవన్ కళ్యాణ్ అని, నేటి యువత పవన్ కళ్యాణ్ ని ప్రేరణగా తీసుకోవాలన్నారు.జి.కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో జనసేన పార్టీ నేతలు మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), జనసేన పార్టీ జి.కొండూరు మండల అధ్యక్షులు వై.ఎల్. నరసింహారావు ఎన్డీఏ కూటమి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మరపురాని ప్రజా సంక్షేమ పథకాల సృష్టికర్త దివంగత సీఎం వై.యస్.ఆర్.

- బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏకే భాష
- దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి బీబీఏ ఘన నివాళి






**విజయవాడ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ది బెజవాడ బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ది బెజవాడ వారి అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఏకే భాషా మాట్లాడుతూ స్వర్గీయ వైయస్సార్ మన రాష్ట్రానికి యనలేని సేవలను అందించారన్నారు. అంతే కాక ముఖ్యంగా కృష్ణాజిల్లా ఉన్నతికి ఎంతో పాటు పడ్డారని, అవనిగడ్డలో మత్స్యకారుల ఉన్నతి కోసం పాలిటెక్నిక్ కాలేజ్ నీ స్థాపించారని బందరు పోర్టు కోసం కూడా ఎనలేని కృషి చేశారని అదేవిధంగా ఆచార్య జయంతి ఘోష్ వ్యవసాయ కమిటీని వేసి ఆ రిపోర్ట్ ఆధారం చేసుకుని ఇంజనీరింగ్ కాలేజీల ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ పథకాలు రైతు భరోసా లాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు పథకాలు ఎన్నో ప్రవేశపెట్టి రాష్ట్ర ఉన్నతికి పాటుపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు మాజీ ఏపీ ఆర్టీఐ కమిషనర్ అయిన అంబటి సుబ్బారావు మాట్లాడుతూ వైయస్సార్ తో ఆయనకి చాలా సాన్నిహిత్యం ఉందని ఆయన పాదయాత్ర దగ్గర నుంచి చివరి రోజుల వరకు కూడా ఆయనతోనే ప్రయాణం చేశాననీ, ఆయన ప్రజా ఉద్యమ నిర్మాత అని న్యాయవాదులకు ఆయన ఎన్నో సేవలను అందించారన్నారు. అదే విధంగా హైకోర్టు బెంచీ కోసం న్యాయవాదులు పోరాటం చేస్తుంటే ఆయన కూడా వచ్చి మద్దతు తెలిపారని, కోర్టులలో జీపీలు ఏజీపీలను ఏర్పాటు చేశారని ఈ విధంగా ఎన్నో ప్రజా ఉద్యమ కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బి బి ఏ జాయింట్ సెక్రెటరీ జి వరాహ లక్ష్మీ, సీనియర్ న్యాయవాదులైన గౌతమి రెడ్డి, గురునాథం, మతీన్ పిల్లా రవి, పెనుమాల రాంబాబు, శ్రీసాయి, పువ్వాల శ్రీనివాస్ , పువ్వాడ వెంకటేశ్వర్లు, సుంకర రమేష్ తదితరులు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళులర్పించారు.

# రామానగరం వచ్చిన తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- దివంగత కంఠంనేని బాబూ రాజేంద్రప్రసాద్ సతీమణి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మంత్రి.
- స్వాగతం పలికిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, లంక బాబు.





**చల్లపల్లి/అవనిగడ్డ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ శివారు గ్రామమైన రామానగరం వచ్చారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్నేహితుడు కంఠంనేని వెంకట రంగయ్య బాబు మాతృమూర్తి, ఈ ప్రాంత ప్రముఖులు దివంగత కంఠంనేని బాబూ రాజేంద్ర ప్రసాద్ సతీమణి బసవ భారతి దేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా



రామానగరం వచ్చారు. భారతీ దేవీ చిత్రపటానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నివాళులు అర్పించారు. రంగయ్య బాబు, వారి సోదరి యార్లగడ్డ శారద దేవి – ఆయుష్ హాస్పిటల్ ఎండి డాక్టర్ యార్లగడ్డ రమేష్ బాబు దంపతులు, మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు)లతో కొద్దిసేపు ఆత్మీయంగా సమావేశమై పలు విషయాలు చర్చించుకున్నారు.

కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నాయకులు యార్లగడ్డ అరవింద్, కేసీపీ శ్రీనివాసరావు, టీసీ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, బోలెం సాయిబాబు, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, ఆర్ఐ కృష్ణమోహన్, లైజనింగ్ అధికారి హరీష్, సర్కిల్ ఎస్ఐలు, సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ ప్రాంత పర్యటనకు విచ్చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి మచిలీపట్నం జాతీయ కళాశాలలో హెలిపాడ్ వద్ద అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ఓ.ఎస్.డీ. ప్రకాష్, మచిలీపట్నం ఆర్.డీ.ఓ కే.స్వాతి, తహసీల్దార్ మధుసూధనరావు, మాజీ ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మన్ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంకబాబు), టీసీ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, బోలెం సాయిబాబు ఘనంగా స్వాగతం పలికారు.

# గజ్జ కట్టి చిన్నారుల భరతనాట్య ప్రదర్శన..

**-మెచ్చి ప్రశంసించి సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**




**హైదరాబాద్,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో ఏకదంతా వినాయక మండపం ప్రాంగణంలో చిన్నా రులు భరతనాట్యం ప్రదర్శన ఆహుతులను అలరించింది భరతనాట్య గురువు రేఖ గారి శిష్యులు తొలిసారి గజ్జ కట్టి గణనాథుని దగ్గర ఘనంగా ప్రదర్శన ఇచ్చారు. వారినీ బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించారు. పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకొని, వాళ్లని క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు మరియు గురువుల మీద ఉంటదనీ, కాబట్టి ప్రతి ఒక్కరు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని వాళ్లని సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేయాలని భేరి కోరారు. ఈ చిన్నారులు భరతనాట్యం నేర్చుకొని మునుముందు పెద్ద..పెద్ద ప్రదర్శనలు ఇవ్వాలని అన్నారు. ఈ చిన్నారులు జిల్లా రాష్ట్ర దేశస్థాయిలో ప్రదర్శన లు ఇచ్చి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని బేరి రామచందర్ యాదవ్ ఆశీర్వదించారు. పిల్లలతో భరతనాట్యం ప్రదర్శన చేయించిన జిట్టా సుధాకర్ రెడ్డి , శిరీష దంపతుల పుత్రిక –సాయి అనన్య రెడ్డి మరియు పుట్టి నాగేశ్వరరావు, ధనలక్ష్మి దంపతుల పుత్రిక హస్విత గురువు రేఖ కి అమ్మమ్మ జయ రెడ్డి, శ్రీలతపుష్ప రెడ్డి, చిట్టెమ్మ లాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, సత్తెమ్మ, గంగమ్మ, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, యువజన నాయకులు, మోహనా చారి కుటుంబ సభ్యులు, బేరి శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, డీజే భవన్, రాజు, అశోక్, సాయిచంద్, సలీం, భేరి చంద్రశేఖర్ యాదవ్, వెంకన్న, మరియు కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారులకు చప్పట్లతోని హర్ష ధనులతో ఆశీర్వదించారు.

# డీఎస్సీ నియామకాల కంటే ముందే మిగులుగా ఉన్న లాంగ్వేజ్ పండిట్లు మరియు పీడీ లకు పదోన్నతులు కల్పించాలి

- డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయులపై పని భారాన్ని తగ్గించాలి.
- పాఠశాలలో ఎన్రోల్మెంట్ ఎక్కువగా ఉన్న పాఠశాలకు అధిక ప్రాధాన్యత కల్పించాలీ
- పాఠశాలలో క్లస్టర్ లెవెల్ లో రిజర్వ్ గా ఉన్న ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులు గా మార్చాలి
- బదిలీలలో రిలీవర్ లేక పాత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి.
- పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి.

**విజయవాడ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయుల కొరత వల్ల పడిన పని భారాన్ని డీఎస్సీ నియామకంల ద్వారా తగ్గించాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయుల పనివారాన్ని 32 పిరియడ్ లకు కుదించాలని సెక్షన్స్ సైజును 40కి పరిమితం చేసి మిగులు ఉపాధ్యాయులు మరియు డీఎస్సీ నియామకాల ద్వారా అవసరమైన పాఠశాలకు సర్దుబాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కి విజ్ఞప్తి చేసినట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు ప్రకటనలో పేర్కొన్నారు. కేవలం 1100 మంది లాంగ్వేజ్ పండిట్ లు మరియు పీ డీ.లు పదోన్నతులు లేక అగ్రినెస్ట్ పోస్టుల్లో పనిచేస్తూ ప్రతి బదిలీలలో వేరు వేరు పాఠశాలలకు వెళ్తూ అనేక మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అతి స్వల్పంగా ఉన్న వీరి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని వీరిని అధిక ఎన్రోల్మెంట్ ఉన్న ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో మరియూ పదవీ విరమణ పొందిన ఖాళీ ల లో డీఎస్సీ నియామకాలు కంటే ముందే భర్తీ చేయాలని, మానవతా దృక్పథంతో తగు పరిష్కారాన్ని శీఘ్రంగా చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులపై పనిభారాన్ని వెంటనే తగ్గించాలని 2022 కంటే మునుపు ఉన్న పని భారం వారానికి గరిష్టంగా 32 బోధనా పీరియడ్ లు మాత్రమే ఉండేలా స్టాఫ్ ఫ్యాటర్న్ మార్చాలని అసెస్మెంట్ బుక్ లు, ప్రోగ్రెస్ కార్డులు, లెసన్ ప్లాన్లు ఇతర వర్క్ లకు తగిన సమయం లేక ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని కావున పని భారాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తమ సంఘం ఇచ్చిన ప్రాతినిధ్యం పై ఉపాధ్యాయుల కొరత కారణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం కుదరదని చెప్పిన చెప్పారని ఈ డి ఎస్సీ ద్వారా అయినా విద్య హక్కు చట్టం కు అనుగుణంగా సెక్షన్స్ సైజును గరిష్టంగా 40 కి పరిమితం చేయాలని 40 మంది విద్యార్థులు దాటిన తదుపరి రెండో సెక్షన్ గాను, 80 మంది విద్యార్థులు దాటితే మూడో సెక్షన్ గాను పరిగణించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలలో 200 మంది విద్యార్థులు దాటిన తదుపరి ప్రతి తరగతికి రెండు సెక్షన్లు ఏర్పాటు చేసి మొత్తం పదిమంది ఎస్జీటీలను ఒక పి.ఎస్. హెచ్.ఎం. ను నియమించాలని కోరారు. ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు దాటిన తదుపరి ఆ పాఠశాలలో పది సెక్షన్లను ఏర్పాటు చేసి 14o2 స్టాఫ్ ప్యాటర్న్ ను నియమించాలని 450 మంది విద్యార్థులు దాటిన ఉన్నత పాఠశాలలో 15 సెక్షన్లు గా పరిగణించి తగనుగుణంగా స్టాఫ్ ప్యాటర్న్ మార్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే క్రమంలో ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు. అంతర్ జిల్లా బదిలీలు మరియు లాంగ్వేజ్ పండిట్లు పదోన్నతులు వెంటనే కల్పించి తదనంతరం డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం జనసేన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ కేక్ కోసి జన శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈసందర్భంగా 50 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ఉన్న దుర్భర పరిస్థితులు అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని రక్షించేందుకు టిడిపి, బిజెపితో కలిసి కూటమి ఏర్పాటు చేయటంలో పవన్ కళ్యాణ్ చొరవ అభినందనీయమన్నారు. అక్రమ కేసులతో చంద్రబాబు నాయుడు జైల్లో పెట్టినప్పుడు జైలుకు వెళ్లి చంద్రబాబును పరామర్శించిన పవన్ షరతులు లేకుండా మద్దతు ప్రకటించి రాష్ట్ర ప్రజల మన్ననలను చూరగొన్నారని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో భాగం పంచుకున్నారని పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా జనసైనికులు పనిచేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తన విజయం కోసం వివిధ కార్యక్రమంలో బిజీగా ఉన్నప్పటికీ హనుమాన్ జంక్షన్ భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారని గుర్తు చేసుకున్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఐక్యమత్యంతో ఉంటుందని ప్రకటించిన పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం తహతహలాడుతున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసిమెలసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని యార్లగడ్డ సూచించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ తమ పార్టీలో కార్యకర్తలకే పెద్దపేట వేస్తూ త్రిశూల వ్యూహాన్ని అనుసరిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా ఆనంద్ కుమార్, చిమటా రవి వర్మ, నాభిగాని కొండ, సాంబశివనాగరాజు, కూనపురెడ్డి నాని, హరి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని గెలిపించండి

- ఎంపీలు రాజ్యాంగం కోసం వేసే ఓటు సుదర్శన్ రెడ్డికి వేయాలి
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్




**విజయవాడ, సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** ఉప రాష్ట్రపతి ఎన్నిక క్లోజ్డ్ బ్యాలెట్ ద్వారా జరుగుతుందని, ఈ ఎన్నికల్లో విప్, ఒత్తిడి, బలవంతం లేకుండా ఈ ఎన్నికల్లో ఎంపీలు అందరూ పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ అన్నారు. ఇది పార్టీ విధేయతకు సంబంధించినది కాదని, భారత రాజ్యాంగానికి విధేయతకు సంబంధించిన ఓటు అని గుర్తు చేశారు.ఈ సమయంలో మన ముందు ఉన్న ఎంపిక స్పష్టంగా ఉంది. భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తితో నిలబడటం లేదా విభజన శక్తులకు లొంగిపోవడమా అనేది ఎంపీలు తేల్చుకోవాలన్నారు. రాష్ట్రపతి భవన్ ఏ సంస్థ సేవకుడి కోసం ఉద్దేశించబడలేదనీ, ఇది రాజ్యాంగ సంరక్షకుడి కోసం ఉద్దేశించబడిందనీ స్పష్టం చేశారు.ఈ పోటీ వ్యక్తిత్వాల గురించి కాదని, భారతదేశ రాజ్యాంగం పరిరక్షణ కోసం అని గుర్తుంచుకోవా లన్నారు. రాజ్యాంగం ఎల్లప్పుడూ విజయం సాధించాలి. దేశంలో ద్వేషం లేదా విభజనకు చోటు ఇవ్వకూడదన్నారు. ఉపరాష్ట్రపతి ఓటు ప్రజాస్వామ్యం కోసం, దేశ ఐక్యత కోసం పాటుపడే నిజమైన ఆలోచన కలిగి ఉన్న బి. సుదర్శన్ రెడ్డికి ఎంపీల%శీ%దరూ ఓటు వేసి గెలిపించాలని వల్లూరు భార్గవ్ విజ్ఞప్తి చేశారు.

# యార్లగడ్డ నేతృత్వంలో టొరంటోలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం





**విజయవాడ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** మిస్సిసాగ, కెనడా: ప్రముఖ సాహితీవేత్త, సాంస్కృతిక దౌత్యవేత్త పద్మభూషణ్ ఆచార్య . యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో టొరంటో గ్రేటర్ ప్రాంత తెలుగు సాంస్కృతిక సంఘం తెలుగు భాషా దినోత్సవాన్ని మిస్సిసాగాలోని కైలాస్ పర్భత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించింది. తెలుగు భాషా పితామహులు గిడుగు వెంకట రామమూర్తి, దాసరథి కృష్ణమాచార్యులను స్మరించుకున్నారు. తన ప్రధానోపన్యాసంలో ఆచార్య . లక్ష్మీప్రసాద్ గిడుగు వెంకట రామమూర్తి, దాసరథి కృష్ణమాచార్యుల విశిష్ట కృషిని ప్రస్తావించారు. తెలుగు సాహిత్యం, భాష పరిరక్షణకు ప్రాధాన్యతను వివరించారు. ప్రవాస భారతీయులు కొత్త తరాలకు భాషా సర్వస్వాన్ని నూరిపోసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు వలసవాసులతో ఆయన చేసిన సంభాషణలో విలువైన భాషా అంశాలు, ఆలోచనాత్మక సమాధానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంఘం అధ్యక్షుడు శివ యెల్లెల, చైర్మన్ సూర్య బెజవాడ మాట్లాడుతూ సంఘం 38 ఏళ్ల ప్రయాణాన్ని, తెలుగు వర్గానికి అందించిన సేవలను హైలైట్ చేశారు. కవులు, రచయితలు, గాయకులు, కళాకారులను పెంపొందించడంలో సంఘం పోషించిన పాత్రను వివరించారు. తెలుగు భాషా, సాంస్కృతిక అభ్యున్నతికి జీవితాంతం అంకితభావంతో పనిచేసిన లక్ష్మీప్రసాద్‌ను ప్రముఖులు సన్మానించారు. యువ సభ్యులు విశాల్ బెజవాడ, కళా నారాయణన్ కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సందర్భంగా టొరంటో, పరిసర నగరాల నుండి తెలుగు కుటుంబాలు విస్తృతంగా హాజరయ్యాయి.

# సెప్టెంబర్ 4న శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థాన ప్రత్యామ్నాయ రోడ్ కు సర్వే.



**మార్కాపురం,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** శ్రీ వేణుతుల కాటంరాజు గంగ భవాని దేవస్థానం యొక్క సర్వే జరిపించమని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం లోనూ డిప్యూటీ డైరెక్టర్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లోను సర్వే డివిజనల్ అధికారికి పెద్దారెడ్డి ఎమ్మార్వో ఇచ్చినటు వంటి వినతి పత్రాలు ఆధారంగా గురు వారం రోజున అనగా సెప్టెంబర్ నాలుగో తేదీన ఉదయం పదిగంటల నుంచి సర్వే నుంచి నిర్వహిస్తున్నామని అందుకు అందరూ హాజరు కావలసిందిగా పెద్దారవీడు ఎమ్మార్వో కార్యాలయం నుంచి కమిటీతో సహా మిగతా శాఖలన్నిటికీ కూడా సమాచారం అందింది. కావున మార్కాపురం డివిజన్ లో ఉన్నటువంటి కాటమరాజు దేవస్థానం కమిటీ యొక్క బాధ్యులందరూ కూడా ఈ సర్వేకు హాజరై అవసరమున్న సేవా కార్యక్రమం అందించవలసిందిగా ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో కోరారు.

# నాట్య మయూరి అవార్డు 2025 సాధించిన విద్యావికాస్ విద్యార్థిని..




**గుడివాడ,సెప్టెంబరు 2 (వార్తాప్రభ) :** ఈనెల 1వ తేదీన అరుణాచలేశ్వరునికి నృత్య నీరాజనం సందర్భంగా తమిళనాడు అరుణాచలం దేవస్థానం లో నిర్వహించిన నృత్య ప్రదర్శన లో మా విద్యావికాస్ 6వ తరగతి విద్యార్థిని నేరెళ్ల గోపిక అన్నపూర్ణ తన అద్భుతమైన నృత్య ప్రదర్శన తో "నాట్య మయూరి అవార్డు 2025" సాధించి మెమెంటో మరియు ప్రశంసా పత్రం పొందడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం విద్యావికాస్ పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మరియు హైస్కూల్ హెడ్మాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు లు నాట్య మయూరి అవార్డు సాధించిన గోపిక అన్నపూర్ణకు అభినందనలు తెలియజేసారు. అలాగే విద్యేతర విషయాలలో కూడా తమ విద్యావికాస్ లో ఇచ్చే ప్రాధాన్యత కు ఇది ఒక నిదర్శనమని అన్నారు. అంతే కాకుండా విద్యావికాస్ విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని అన్నారు. అవార్డు పొందిన గోపిక అన్నపూర్ణ కు తల్లిదండ్రులు, చిన్నారులు మరియు విద్యావికాస్ ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేసారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జనసైనికులు



కనిగిరి సెప్టెంబర్ 2 వార్తా ప్రభ ప్రతినిధి జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కనిగిరి పట్టణంలోని వృద్ధాశ్రమంలో కనిగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఇండ్ల రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ నాగరాజు, జనసేన జిల్లా పార్టీ కార్యదర్శి రహీముల్లా, రాజకీయ సీనియర్ నాయకులు దేవకి వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త కార్యదర్శి దేగల దొర స్వామి నాయుడు, ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు రామిశెట్టి సునీల్, సీనియర్ నాయకులు భాష, అంజి నాయుడు, దేగ సూర్యనారాయణ, అక్బర్ తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతనపల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.



కృత్తివెన్ను సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి) కృత్తివెన్ను మండలం శీతనపల్లి జాతీయ రహదారి ప్రక్కన నాలుగు రోడ్ల కూడలిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మండల కూటమి నాయకులు ఆద్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ నిర్వహించారు. భాణసంచాలుకాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కూటమి నాయకులు పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యం లో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోవాలని, అలాగే మన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ , బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి సారథ్యం లో మన నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు... తిరుమానిచంద్రమౌళి పాశం నాగమల్లేశ్వరావు పట్టపు శ్రీను,తిరుమానిబలరామ్ పిన్నెంటి రత్తయ్య చేకూరి వెంకట్రావు కాను మల్లి పురుషోత్తం ముత్యాల రాధాకృష్ణ గరికముక్కు విజయ్రజు సానారాంబాబు ప్రత్తిపాటి రామాంజనేయలుతిరుమాని బాలచందర్, అదికారి శ్రీను దాసరి శ్రీను కొక్కిలిగడ్డ ఏసురాజు, కొల్లాటిసత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అపర భగీరధుడు వైస్సార్ కు కాంగ్రెస్ నివాళి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02 (వార్తా ప్రభ ప్రతినిధి) :కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 16 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ వై స్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ జన హృదయ నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డిని, ముఖ్యమంత్రులకే ఆదర్శప్రాయుడని కరుడుగట్టిన కాంగ్రెస్ వాది అని,దేశం గర్వించదగ్గ నాయకుడని సీఎం గా వారు స్వచ్ఛమైన పాలన సాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కల ప్రసాద్,మాజీ మెంబెర్ కొప్పుల చిన్నప్ప,రాగాల రాము,చెరుకు ఆనందరావు లు,పోతురాజు థామస్ పాల్, వై కోటేశ్వరరావు,సగుర్తి సుధాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అర్జా నగేష్ కు వేతన కార్యదర్శుల సత్కారం



పెడన సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి)వరుసగా ఆరోసారి జిల్లా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులుగా ఎన్నికయిన అర్జా వెంకటనగేష్ ను మంగళవారం నాడు పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాల వేతన కార్యదర్శులు సత్కరించారు. పెనుమల్లి లోని నగేష్ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. వేతన కార్యదర్శులు గూడూరు మండలం రామానుజ వర్త్లపల్లి వేతన కార్యదర్శులు శ్రీనివాసరావు పివి కృష్ణ కే రామ్మూర్తి వేణు పిల్లంగోళ్ళ శివాజీ కాట్రగడ్డ నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దివంగత వైఎస్ కు ఘన నివాళు లర్పించిన వైసీపీ నాయకులు



రౌతులపూడి సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి) రౌతులపూడి మండలం బలరాంపురం గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా బలరాంపురం గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించారు ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ సభ్యులు సాంబమూర్తి, ఎస్. రాజా, దాసరి కృష్ణ, మోటుకూరి ప్రసన్న, మార్తి ,శివ ,కందిపూడి శ్రీరామ్, సోమరౌతు జగ్గప్పుదొర, వైఎస్సార్ సీపీ అభిమానులు గ్రామ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



నందిగామ సెప్టెంబర్ 2 (వార్త ప్రభ): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పట్టణంలోనీ జనసేన శ్రేణులు మరియు చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పల్లగిరి గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జనసైనికులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు అర్చక స్వాముల వేద పఠనంతో నిర్వహించారు. పట్టణం లోని ప్రభుత్వం ఆసుపత్రి నందు చికిత్సలు తీసుకుంటున్న పలువురు మాతృమూర్తుకు, మరియు పలువురు రోగులకు పాలు పండ్లు బ్రెడ్ అందజేశారు. అనంతరం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు పర్యావరణం- పరిరక్షణ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం వ్యాసరచనలో విజేతలకు మరియు పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం మరియు పోటీలో గెలుపొందిన విద్యార్థుల చేతుల మీదుగా పాఠశాల నందు మామిడి, జామ, సపోటా,సీతాఫలం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిరంజీవి యువత ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి పూజారి రాజేష్, నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన నాయకులు పోలిశెట్టి వరుణ్, జనసేన పార్టీ 20వ వార్డు కౌన్సిలర్ తాటి వెంకటకృష్ణ,గుండాల బాలాజీ, పాములపాటి రాజేష్, పాములపాటి సురేష్, సింగంశెట్టి శ్రీనివాస్, కామిశెట్టి వెంకటేశ్వరరావు, దేశం పార్టీ నేతలు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అమ్మి నేనీ జ్వాలా ప్రసాద్, కొండూరు వెంకట్రావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, జన సైనికులు అజారుద్దీన్, పఠాన్ సుభాని, షేక్ రఫీ, కొటారు దేవేంద్ర, రామిరెడ్డి వీరబాబు, మేకపోతుల శ్రీ లక్ష్మీ యాదవ్, పాములపాటి వెంకట తులసి, అరుణ, ఆవుల పార్వతి, రామిరెడ్డి నరసింహారావు, తాటి ఫణీంద్ర, గుగ్గులోతు శ్రీను నాయక్, చెప్పాలి కోటేశ్వరరావు, కృష్ణయ్య, రామిశెట్టి లక్ష్మణరావు, రామారావు, ఆకుల వెంకట్, కొత్త రాంగోపాల్, తదితరులు పాల్గొని విజయవంతం చేసి జనసేనాని ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# పేదల గుండెల్లో చెరగని ముద్ర డాక్టర్ వైయస్సార్

**వాడ వాడల వైయస్సార్ ఘన నివాళి**
**అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేసిన అభిమానులు**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి): ఆయన మరణించి పదహారేళ్లు గడిచిన ఎప్పటికీ పేదల గుండెల్లో ఆయన పేరు చిరస్మరణీయంగా ఉందని నిరూపిస్తూ మహానేత, మాజీ ముఖ్యమంత్రి, అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వాడ వాడల ఆయనకు ఘన నివాళులర్పించారు ఆయన అభిమానులు వైయస్సార్సీపి శ్రేణులు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్ ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పేదలకు పళ్ళు పంపిణీ చేశారు. కొండపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 'బి' కాలనీ వైఎస్ఆర్ విగ్రహానికి జోగి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కొండపల్లి మున్సిపాలిటీ మరియు ఇబ్రహీంపట్నం మండలం పరిధిలో ఆయా గ్రామాలలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహానేతను స్మరించుకుంటూ ఆయన అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటుగా మిగిల్చిందని, ఆయన పేదల దేవుడని ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శనమని సేవలను స్మరించుకున్నారు.

# ప్రభుత్వ యూరియా ని పక్కదారి పట్టకుండా నేరుగా రైతులకు అందించాలి - సిపిఐ



జగ్గయ్యపేట సెప్టెంబర్ 2 (వార్తప్రభ) సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయం సమాచారం ఆధారంగా ఇప్పటికి వచ్చిన సుమారు 1600 టన్నుల యూరియాని రైతులకు అమ్మిన వివరాలను తెలియజేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటికే వరకు సంబంధిత అధికారులు యూరియా అమ్మకాలలో సొసైటీలు, డీలర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించకపోవడం మూలానా, కొంత తనిఖీల్లో నియోజకవర్గంలో సుమారు 10 మంది అమ్మకాలలో చర్యలు తీసుకున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం నుండి వచ్చిన యూరియాని ఏఏ గ్రామాలలో గల ఎంత మంది రైతులకు యూరియాని అందించారో బహిర్గతం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికైన యూరియాని సంబంధిత కార్యాలయం వద్ద వచ్చిన స్టాక్ ని, పంపిణీ చేసిన స్టాక్ వివరాలను బహిరంగం ప్రజలందరికి కనబడేలా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన స్థానిక ప్రభుత్వ అధికారులను పత్రికా ముఖంగా డిమాండ్ చేశారు.

# ఘనంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు.



జగ్గయ్యపేట సెప్టెంబర్ 2 (వార్తప్రభ) పట్టణంలోని బస్ స్టాండ్ సెంటర్ నందు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మరియు జగ్గయ్యపేట యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జనసేన నాయకులు మరియు అభిమానులతో కలిసి కేక్ కటింగ్ చేసి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన యువనాయకులు సామినేని ప్రశాంత్ బాబు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పవన్ కళ్యాణ్ అభిమానులు. 1500 పైగా మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన నాయకులు, అభిమానులు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ , మున్సిపల్ కౌన్సిలర్లు కొలగాని రాము , పందుల రోశయ్య , కాశీ కిషోర్ , మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం , జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్ , మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్ , జగ్గయ్యపేట మండల ప్రెసిడెంట్ తులసి బ్రహ్మం, పెనుగంచిప్రోలు మండల ప్రెసిడెంట్ తునికిపాటి శివ , మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు గోపీనాథ్ , జనసేన నాయకులు ఆవాల భవానీ ప్రసాద్ , పొన్నగంటి శ్రీనివాసరావు , పొలంపల్లి బాలకోటి , శేషం ప్రసాద్ , న్యాయవాది సామినేని రాము, కొమ్మవరపు భాను ప్రసాద్ , మేడూరి వెంకటాద్రి(బబ్లూ) , లింగాల అరవింద్ , పోచంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కనపర్తి బాలు , దుడ్ల వినయ్ , అభి , వేముల నరసింహరాజు , ఆసిఫ్ , తిరుమలశెట్టి సాయి , అమరబోయిన శాంతివర్ధన్, వీరేష్ , కాసర్ల బాలస్వామి , రామిశెట్టి భద్రాచలం , సుంకర వెంకటేశ్వరరావు , షేక్ ఖాజా , వీరమహిళా నాయకురాలు చిలుకూరి శిరీష , అడపా రమణి , నిమ్మల గోపి , పవన్ , సురేశ్ , నంబూరు సాయి, లక్ష్మిశెట్టి సాయి , గోపాల్ , యడవల్లి సతీష్ (భద్ర), చిలుకూరి ఉదయ్ కిరణ్ , సాయి తేజ , తేజకాంత్ , బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెడనలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



పెడన సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి) దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గంలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము తోపాటు ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజశేఖరరెడ్డి పాలన గురించి వివరించారు. అనంతరం ర్యాలీకి వెళ్లి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి భారీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అలాగే పట్టణంలోని పలు విగ్రహాలకు కూడా నాయకులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు కూనసాని తాతాజీ వేముల సురేష్ పిన్నింటి మహేష్ నాయకులు బండారు మల్లి బొడ్డు శ్యామలాదేవి మైలా రత్నకుమారి జన్యావుల ఝాన్సీ నల్లా నాగలక్ష్మి కొండవీటి నాగబాబు గరికపాటి రామానాయుడు లోయ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 'శ్యామ్' ఇనిస్టిట్యూట్ లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కాకినాడ సెప్టెంబర్ 02: :(వార్తా ప్రభ ప్రతినిధి) జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విద్యార్థుల సమక్షంలో భారీ కేక్ ని కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు..!

కోడూరు, సెప్టెంబర్ 2 (వార్తా ప్రభ) :ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు తెలిపారు. మంగళవారం కోడూరు రైతు సేవ కేంద్రం వద్ద కోడూరు మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ అధ్యక్షతన పిఏసిఎస్ సెక్రటరీలకు, ఎరువుల షాపుల యజమానులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వి కొత్తపాలెం, విశ్వనాధపల్లి, బడేవారిపాలెం, సాలెం పాలెం, లింగారెడ్డి పాలెం, ఉల్లిపాలెం పిఏసిఎస్ లకు,కోడూరు గ్రోమోర్ కేంద్రానికి వంద టన్నుల యూరియా వచ్చినట్లు తెలిపారు. బుధవారం ఎమ్మార్పీ రూ 266.50/- కు పోలీస్, రెవెన్యూ అగ్రికల్చర్, సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు

## హాస్పిటల్ లో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని



కైకలూరు సెప్టెంబర్ 2 (వార్తా ప్రభ) ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం కైకలూరు గవర్నమెంట్ హాస్పటల్ నందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటులు, పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా,కైకలూరు వైస్ ఎంపీపీ జనసేన నాయకులు మంగినేని రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పేషంట్లకి అవుట్ పేషంట్లకి అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతు పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయకులు, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



కోడూరు,సెప్టెంబర్2(వార్త ప్రభ): కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని జరుగువానిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జరుగువానిపాలెం జన సైనికుల ఆధ్వర్యంలో యువత కేరింతల మధ్యన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా లింగారెడ్డిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కోట సుబ్బారావు, దివి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జరుగు ఆదినారాయణ, జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం యువ నాయకులు జరుగుపోతురాజు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జనసైనికులు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి పవన్ కళ్యాణ్ పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ గ్రామ నాయకులు, జనసైనికులు గ్రామస్తులు, జూనియర్ జనసైనికులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం విగ్రహానికి నివాళులర్పించిన వైసిపి జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్



కైకలూరు సెప్టెంబర్ 2 (వార్తా ప్రభ) ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఈరోజు ఉదయం కైకలూరు లోని సంత మార్కెట్ వద్ద ప్రజా హృదయ నేత దివంగత ముఖ్య మంత్రి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహమునకు నాయకులతో కలసి పూల మాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ మాట్లాడుతూ భౌతికంగా రాజశేఖర్ రెడ్డి మనకి దూరమయినా ఆయన చేసిన సేవలు ప్రజా హృదయంలో ఎప్పుడు స్థిరస్థాయి గా ఉంటాయని,వైద్యం,విద్య ప్రతి వారికి అందుబాటులో ఉంచడానికి వారు చేసిన కృషి, ప్రతి రైతు కష్టాన్ని గుర్తించి రైతు బాంధవుడుగా వైయస్సార్ చేసిన,సేవలు మరువరానివాని వారిని స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శులు సయ్యపురాజు గుర్రాజు,అయినాల బ్రహ్మాజీ ,రాష్ట్ర మేధావుల విభాగ కార్యదర్శి బుసనబోయిన వెంకటేశ్వరరావు,రాష్ట్ర ఎస్సీ విభాగ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బలే నాగరాజు,జిల్లా ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగ అధ్యక్షులు యెనుగుల వేణుగోపాల్ ,జిల్లా మేధావుల విభాగ అధ్యక్షులు దుగ్గిరాల నాగేశ్వరరావు(నాగు), అధికార ప్రతినిధి మొట్రూ యేసు బాబు,జిల్లా యాక్టివ్ సెక్రటరీ జయమంగళ కాసులు,కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు సింగంశెట్టి రాంబాబు(రాము), మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు బేతపూడి ఏశావు రాజు, కలిదిండి మండల పార్టీ అధ్యక్షులు తిరుమని రమేష్, కైకలూరు టౌన్ పార్టీ అధ్యక్షులు సమయం రామాంజనేయులు(అంజి) నియోజకవర్గ అనుబంధ విభాగ అధ్యక్షులు,జిల్లా పార్టీ నాయకులు, జిల్లా అనుబంధ విభాగ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, గ్రామ సర్పంచులు,ఎంపిటీసీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో జనసేనాని జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 02 (వార్తా ప్రభ ప్రతినిధి) :ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు చిట్టేలు హరీష్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు హాజరయ్యారు. పవన్ కళ్యాణ్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బోలియశెట్టి శ్రీకాంత్, బిజెపి ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్, చెల్లు రాము, చెల్లు ప్రకాష్, చిట్టేలు నాగమణి, తోట రవి , అప్పారావు, నక్క రమేష్,అద్దేపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.